వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 7 నవంబర్ 2022

# శ్రీరామాపురం పుణ్యక్షేత్రంలో కోటి మహాదీపోత్సవం



కమలాపురం, నవంబర్ 6, ప్రభాతవార్త

కమలాపురం మండలంలో శ్రీ రామాపురం పుణ్య క్షేత్రంలోని శ్రీ మహాలక్ష్మి, శ్రీ మోక్ష నారాయణ స్వామి, శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో కార్తీకమాసం కృత్తిక నక్షత్రం సందర్భంగా ఈనెల తొమ్మిదవ తేదీ బుధవారం సాయంత్రం కోటి మాహాదీపోత్సవం నిర్వహించనున్నారు, ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో కృత్తిక నక్షత్రయుక్తంగా వచ్చే కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ ఆల యంలో కోటి మాహా దీపోత్సవం నిర్వహిస్తుంటారు. ఈ సంవత్సరం పౌర్ణమి పర్వ దినం రోజున కృత్తిక నక్షత్రం లేకపోవడంతో పాటు చంద్రగ్రహణం ప్రభావం ఉం డటంతో కృత్తిక నక్షత్రం సంపూర్ణంగా ఉన్న బుధవారం రోజు ఆలయంలో కోటి మహాదీపోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు తెలియచేశారు, ఈ సందర్భంగా ఆలయ ప్రధానసేవకులు కాశీ భట్ల సత్య సాయి నాథ్‌శర్మ ఆద్వ ర్యం లో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో బుధవారం కాల సర్ప దోష నివృత్తి హెూమాలు అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు జగదీష్ శర్మ, ప్రదీప్ శర్మ తెలిపారు.

# రైతు భరోసాకు 30 వరకు దరఖాస్తుకు గడువు



జమ్మలమడుగు, నవంబరు 6, ప్రభాతవార్త:

ముద్దనూరు మండలంలోని రైతు సోదరులందరూ వైఎస్ఆర్ రైతు భరోసా పథకం గతంలో ఎవరికైనా రాకుండా ఉండి అలాగే కొత్తగా పట్టాదారు పాసుపుస్తకాలు మార్పులు చేర్పులు జరిగి రైతు భరోసా లబ్ధి పొందడం కోసం ఈనెల 30వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి మారెడ్డి వెంకట రెడ్డి తెలిపారు. మరిన్ని వివరాలకు రైతు భరోసా కేంద్రంలో సిబ్బందిని సంప్రదించాలని లలేదా తనకైనా ఫోన్ ద్వారా సంప్రదించినా లేక కార్యాలయానికి వచ్చి మరిన్ని విషయాలె తెలుసుకోవచ్చన్నారు. ఏదైనా రైతులకు సలహాలు, మరియు సూచనలకు తన ఫోన్ నెంబరు 8331057354కు ఫోన్ చేసి సంప్రదించాలని కోరారు.

# రేషన్ బియ్యంలోనూ నొక్కుడే..!

ఇచ్చేది 47కేజీల బస్తా
రికార్డుల్లో 50గా నమోదు

లబోదిబోమంటున్న రేషన్ డీలర్లు



పీలేరు, నవంబర్ 6 ప్రభాతవార్త :

ఇచ్చేడి 47కేజీల బస్తా..రికార్డుల్లో 50కేజీలుగా నమోదు..లబోదిబోమంటున్న డీలర్లు..అక్రమాలకు నిలయాలుగా సివిల్‌సప్లై స్టాక్ పాయింట్లు...నెల నెలా చేతులు మారుతున్న లక్షలాది రుపాయలు..మామూళ్ళతో సంబంధిత శాఖ ప్రభుత్వ అధికారులు...అధికారులు మారినా ఆగని అక్రమాలు..ఇలా దారిద్ర్య రేఖకు దిగువ ఉన్నటువంటి పేద ప్రజలకు, ప్రభుత్వాలు అతి తక్కువ ధరకే రేషన్ బియ్యంను సరఫరా చేసి వారి కడుపులను నింపుతోంది. అఅంటి బియ్యంపై కూడా కొందరు అక్రమార్కులు కన్నేసి 50కిలోల బస్తాలో దాదాపు 2నుంచి 3కిలోలకు పైగా నొక్కేస్తు రికార్డుల్లో 50కిలోలు నమోదు చేస్తున్నారు. నొక్కేసిన వాటిని బ్లాక్ మార్కెట్‌లకు తరలిస్తూ అక్రమాలకు పాల్పడుతూ లక్షలాది రుపాయలను అక్రమ మార్గంలో సంపాదిస్తున్నారని రేషన్‌డీలర్లే చెబుతుండడం గమనార్హం. ఇలాంటి విషయాలు సంబంధిత శాఖ జిల్లా ఉన్నతాధికారులకు తెలిసినప్పటికి కూడా వారికి ప్రతినెలా మామూళ్ళు ఇస్తుండడంతో తూతూ మంత్రంగా హెచ్చరికలు జారీ చేస్తూ వదిలేస్తున్నారని ఆరోపణలు బలంగా ఉన్నాయి. ఈ తంతు గత కొన్నేళ్ళుగా కొనసాగుతూనే ఉంది. ప్రభుత్వాలు, అధికారులు మారినా కూడా అక్రమాలు మాత్రం ఆగడం లేదు. మదనపల్లెలోని సివిల్‌సప్లై స్టాక్‌పాయింట్ల నుండి బియ్యం ప్రతి రేషన్‌షాపులకు ప్రతినెలా 18నుండి 30వ తేది వరకు బియ్యంతో పాటు సరుకులను లారీల ద్వారా సరఫరా చేస్తుంటారు. రేషన్‌షాపుల ద్వారా డీలర్లు ప్రతినెల 1నుంచి 15వ తేది వరకు ఉదయం, సాయంత్రం సమయాల్లో కొన్న లక్షల రేషన్‌కార్డులకు బియ్యంతో పాటు సరుకులను పంపిణీ చేస్తారు. అయితే ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఒక బియ్య బస్తా 50కిలోలు ఉందా లేదా అని తూకం వేయాలి 50కిలోల కంటే తక్కువుగా ఉంటే ఇతర బస్తాల్లో నుంచి తీసుకొని కరెక్టుగా 50కిలోలు ఉంటేనే లారీల్లోకి లోడింగ్ చేసి రేషన్‌షాపులకు ఆన్‌లోడ్ చేయాల్సి ఉంది. కాని స్టాక్‌పాయింట్లలో మాత్రం తూకం వేసే విషన్లు ఉన్నప్పటికి ఒక బస్తాలో 50కేజీల కంటే బస్తా తక్కువుగా ఉందని స్టాకిస్టులకు తెలిసినా కూడా బస్తాలను లారీలోకి లోడ్ చేస్తున్నారు. ఈ విషయాన్ని కొందరు డీలర్లు గమనించి లారీలలో లోడింగ్ చేసిన బస్తాను తీసి తూకం వేస్తే 50కిలోలకు 2-3కిలోల బియ్యం తక్కువగా ఉన్న విషయాన్ని గుర్తించారు.

ఇలా ప్రతి బస్తాకు 2-3కిలోలు తక్కువుగా ఇస్తే కార్డుదారులకు పంపిణీ చేసే సమయంలో తమకు తక్కువ వస్తున్నాయని అప్పుడే మేం కార్డుదారులకు ఏం సమాధానం చెప్పాలని పలువురు డీఆలర్లు స్టాకిస్టులను నేటికి ప్రశ్నిస్తూనే ఉన్నారు. తమకు కూడా బస్తాకు 50కిలోలు కంటే తక్కువగా వస్తున్నాయని అందుకు తాము ఏం చేస్తామని స్టాకిస్టులు డీలర్లను దబా యిస్తున్నారు. వాస్తవానికి ఒక బస్తాని గోడౌన్‌లో నుంచి ఎక్తుకొని వచ్చేటప్పుడు బొక్కలు పెట్టుతుండడంతో లారీలోకి వచ్చే సరికి 2-3 కిలోలు అక్కడే కారిపోతున్నాయి. ఇలా జిల్లా నుంచి మదనపల్లెకు స్టాకిస్టుకు మదనపల్లెనుంచి డీలర్ల షాపులకు కొన్ని వేల టన్నుల బియ్యంలో నుంచి పదుల సంఖ్యలోని క్వింటాళ్ళను స్టాకిస్టులు కాజేజి వాటిని ఇతర సంచులలో నింపి బ్లాక్ మార్కెట్‌లకు రూ.10నుంచి 14ల వరకు అక్రమంగా అమ్మేసి లక్షలాది రుపాయలను అక్రమ మార్గంలో సంపాదిస్తున్నారని మండలంలోని ఏ రేషన్‌షాపు డీలర్లను అధికారులుకాకుండా ఎవరు అడిగినా చెబుతారు.ఈ విషయాలు అన్ని సంబంధిత శాఖ అధికారులకు తెలిసినప్పటికి వారికి కూడా స్టాకిస్టుల నుంచి మామూళ్ళు, కొన్ని సరుకులు వస్తుండడంతో ఇలాంటి విషయాలపై ఎవ్వరైనా ప్రశ్నిస్తే తూతూ మంత్రంగా హెచ్చరికలు జారీ చేస్తూ వదిలేస్తున్నారు. ప్రభుత్వాలు, అధికారులు మారినా కూడా ఎవ్వరూ కూడా ఈ అక్రమాలకు అరికట్టేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని కార్డుదారులతో పాటు ప్రజలు వాపోతు న్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టే ఏ అధికారి అయినా మాకెంతలాభం.. ఎలా అక్రమార్జనలు చేయాలి.. అని చూస్తేరే తప్పా జరుగుతున్న తప్పులను పట్టుకొని సరిదిద్దాలన్న ఆలోచనలో బాధ్యతలు చేపట్టడడం లేదని ప్రజల నుంచి విమర్శలు వస్తున్నాయి. పాఠశాలలు, అంగన్‌వాడీ సెంటర్లు హాస్టళ్ళకు కూడా సివిల్‌సప్లై నుంచి రేషన్‌షాపులకు సరఫరా అయ్యే రేషన్‌బియ్యమే. అయితే డివిజన్‌లోని అన్ని పాఠశాలలకు గురుకుల, అశ్రమ, ఎస్‌సి, ఎస్‌టి, బిసి మైనార్టీ, వికలాంగుల సంక్షేమ హాస్టళ్ళకు సరఫరా చేసే బియ్యపు బస్తలో సైతం తూకాల్లోమోసం జరుగుతోందని విషయాలు అధికారులు దృష్టికి తీసుకెళ్ళినా ఎవరూ పట్టించు కోవడం లేదు. ఒక వేళ ఎవరైనా ప్రశ్నిస్తే తాము ఒక్కరే చెడ్డ అవుతామని పలువురు వారిలో వారే మదనపడుతున్నారు.

# నాడు అతిథి గృహం... నేడు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డా



జిల్లాలోనే అతి ప్రాచీన అతిథిగృహం
నేడు శిథిలావస్థకు చేరుకొన్నా పట్టించుకోని అధికారులు
అభివృద్ధికి ఆమడ దూరంలో మండలం
వనరులున్నా అభివృద్ధి శూన్యం
ఎమ్మెల్యే సొంత మండలంలోనే ఈ దుస్థితి

" నందలూరు మండలంలోని రోడ్లు భవనాలశాఖ అతిథిగృహం ఎంతో ప్రాచుర్యం కలిగిన ఈ భవనం బ్రిటీష్ కాలంలో నిర్మించారు. ఆనాడు నందలూరు రైల్వే అనుసంధాన కార్యక్రమాల్లో బ్రిటీష్ అధికారులు బస చేసేందుకు ఈ అతిథిగృహాన్ని నిర్మించారు. నేడు ఇది అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారింది. దీనిపై ప్రత్యేక కథనం "

నందలూరు, నవంబరు 6 ప్రభాతవార్త

నందలూరు మండలం అంటేనే రైల్వేపరంగా ఎంతో ప్రాచుర్యం ఉన్న ప్రదేశం. నాడు బ్రిటీష్ కాలంలో నందలూరు, రేణిగుంట మధ్య ఉన్న బాహుదానదిపై రైలు బ్రిడ్జి నిర్మించేందుకు బ్రిటీష్ కాలంలోనే అధికారులు ఉండడానికి ఈ అతిథి భవనాన్ని ఏర్పాటు చేశారు. ఇక్కడ జరుగుతున్నటువంటి పనులు పర్యవేక్షిస్తూ వారు ఇక్కడ బస చేసేవారు. నాడు వంద సంవత్సరాలు పైబడి చరిత్ర ఉన్న ఈ అతిథిగృహం నేడు కనుమరుగైపోతోంది. శిథిలావస్థకు చేరుకొన్న రోడ్లు భవనాలశాఖ అధికారులు కాని, మండల నాయకులు కాని దీనిపై దృష్టి సారించకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. 1983లో కొండూరు ప్రభావతమ్మ శాసనసభ్యురాలిగా ఎన్నికైనప్పుడు ఈ అతిథిగృహంలో ఎంపిడిఒ, తహశిల్దారు కార్యాలయాలు ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు చేయడం జరిగింది. కాని ఆ ప్రయత్నాలు మధ్యలోనే ఆగిపోయాయి. 1985లో రత్నసభాపతి శాసనసభ్యులుగా ఎన్నికై నందలూరులో పర్యటించిన సమయంలో ఎంతో ప్రాచుర్యం ఉన్న ఈ అతిథి భవనంలో కార్యాలయాలు నిర్మించాల్సిన అవసరం లేదని, రోడ్లు భవనాలశాఖ కమిషనర్ నుండి ఉత్తర్వులు తెచ్చి అతిథి భవనాన్ని అలాగే కొనసాగించేవిధంగా చేశారు. సుమారు 2 ఎకరాల విస్తీర్ణంలో ఉండి చుట్టూ ప్రహారీగోడ, ఒక వాచ్‌మెన్, ఒక అటెండర్‌తో ఈ అతిథిగృహం ఎంతో కళకళలాడుతూ ఉండేది. అప్పట్లో ఏదైన ఒక మీటింగ్ ఏర్పాటు చేయాలంటే నాయకులు ఈ అతిథి భవనంలోనే సమావేశాలు నిర్వహించేవారు. కాలక్రమేనా ఈ అతిథిగృహం శిథిలవాస్థకు చేరుకొంది. ఇప్పటివరకు రాజంపేట శాసనసభ్యులుగా ఎన్నికైనవారు నందలూరు మండలానికి బంధుత్వం కలిగినవారు, కొంతమంది ఈ ప్రాంతానికి చెందినవారు అయినప్పటికి మండలం అనేది అభివృద్ధికి నోచుకోకపోవడం విశేషం. పుష్కలంగా మంచినీటి వసతి, వనరులు ఉన్నప్పటికి మండలంలో యువతకు ఎటువంటి ప్రయోజకరమైన అభివృద్ధి అనేది లేకపోవడం ఆలోచించదగ్గ విషయం. దశాబ్దకాలంగా రాజంపేట శాసనసభ్యులుగా ఉన్న మేడా మల్లికార్జునరెడ్డి సొంతమండలం అయినప్పటికి ఈ అతిథిగృహంపై ఏనాడు మాట్లాడిన దాఖలాలు లేవు. మండలంలో ఏదైన శుభకార్యాలయాలు, సమావేశాలకు వచ్చినా అతిథులకు వసతులు లేక రాజంపేట, కడప ప్రాంతాల్లో బస ఏర్పాటు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ అతిథి గృహాన్ని తిరిగి పునర్నిర్మిస్తే ప్రజలకు ఎంతోకొంత మేలు జరుగుతుంది. కాని దీనిపై మాట్లాడేందుకు అటు అధికారపక్షం, ఇటు ప్రతిపక్ష నాయకులు కాని లేకపోవడం వారికితోడుగా అధికారులు పట్టించుకోకపోవడం, మండల పరిస్థితి ఏవిధంగా ఉందో అర్థమవుతోంది. దీనిపై ఇప్పటికైనా ఎమ్మెల్యే పునరాలోచించి అతిథి భవనంపై తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# అనుమతి ఒకచోట...తవ్వేది మరోచోట

– పట్టించుకోని మైనింగ్ శాఖ



దువ్వూరు, నవంబరు 6, ప్రభాతవార్త

మండల పరిధిలో గ్రావెల్ తవ్వకాలు అక్రమంగా సాగిపోతున్నాయి. కేవలం రెవెన్యూ అధికారుల అనుమతులు తీసుకొని గ్రావెల్ రవాణా చేస్తున్నారు. అందులో అనుమతి ఒక చోట తీసుకొని మరో చోట తవ్వకొని ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. గ్రావెల్ రవాణా చేయాలంటే అవసరమైన వారి రెవెన్యూ శాఖ అనుమతి తీసుకొని ఆ పత్రాలను మైనింగ్ శాఖకు సమర్పించాలి. మైనింగ్ శాఖకు క్యూబిట్ మీటరుకు ఇంత మొత్తంలో రాయల్టీ చెల్లించి గ్రావెల్ రవాణా చేసుకోవాలి. అటువంటి పద్ధతులు ఏమీ లేకుండా కేవలం రెవెన్యూ ఇచ్చిన పత్రంతో తవ్వకుంటూ పోతున్నారు. దీంతో మైనింగ్ శాఖ ద్వారా ప్రభుత్వానికి రావాల్సిన రాయల్టీ రావడం లేదు. వందలాది వాహనాల్లో గ్రావెల్ రవాణా చేస్తున్నారు. రెవెన్యూ శాఖ అనుమతి ఉండడంతో వారు దాడులు చేయడం లేదు. గత వారం రోజులుగా జమ్మలమడుగు ఆర్డీవో అనుమతి ఇచ్చారని అ అనుమతుల పేరుతో అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్నారు. అందులో పుల్లారెడ్డిపేట వద్ద గల గుట్టలో అనుమతులు ఇచ్చారు. కానీ చిన్నసింగనపల్లె ప్రాంతంలో అనుమతి లేనిచోట తవ్వడం విశేషం. అలాగే అనుమతి ఇచ్చిన దానికంటే గ్రావెల్ ఎక్కువగా తవ్వుతున్నారు. మైనింగ్ శాఖ అనుమతి లేకుండా ఎటువంటి రాయల్టీ చెల్లించకుండా టిప్పర్లు, ట్రాక్టర్లతో గ్రావెల్ తరలించడం విశేషం. దీనిపై స్పందించే అధికారులు లేరు. గ్రావెల్ తవ్వకాలు ఉన్నతాధికారుల అనుమతి మేరకే జరుగుతున్నాయని స్తానిక రెవెన్యూ అధికారులు చెబుతున్నారు. అయితే స్థానిక అవసరాల నిమిత్తం దువ్వూరు మండల ప్రజలు ఎవరైనా తవ్వకుంటే వారిపై దాడులు చేస్తున్నారు. కేవలం రెవెన్యూ అధికారుల పేరుతో పెద్దఎత్తున జరుగుతున్న ఈ అక్రమ రవాణాను మండల అధికారులు అడ్డుకోలేకపోతున్నారు. తరలిస్తున్న గ్రావెల్ జగనన్న కాలనీల పేరుతో ఇతర ప్రాంతాలకు వెళ్తున్నాయి. అయితే అక్కడికా లేక ఇతర ప్రాంతాలకా అర్థం కావడం లేదు. నీలాపురం, క్రీస్తు రాజపురం, తదితర కొండల్లో నుంచి ప్రతి రోజూ గ్రావెల్ అక్రమంగా తరలిస్తున్నారు. ప్రభుత్వ అనుమతి తీసుకుంటే రాయల్టీ ద్వారా ఆదాయం వస్తుంది. కేవలం రెవెన్యూ అధికారుల అనుమతి కాకుండా మైనింగ్ అధికారుల అనుమతి తీసుకోవాలి. ఆ విధంగా జరగడం లేదు. అక్రమ గ్రావెల్ తవ్వకాలు నిర్వహించే వారు గ్రావెల్ రవాణాతో లక్షలాది రూపాయలు గడిస్తున్నారు. వీరిపై అధికారులు ఏం చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

# ప్రజా సంక్షేమానికి ఐదేళ్లు

## ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు



రైల్వేకోడూరు రూరల్, నవంబరు 6 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంకల్పయాత్ర చేపట్టి ఈనాటికి విజయవంతంగా 5 సంవత్సరాలు పూర్తయ్యిందని రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. ఆదివారం స్థానిక వైసిపి కార్యాలయంలో నియోజకవర్గ నాయకులతో 5 సంవత్సరాల విజయోత్సవాలను ఘనంగా నిర్వహించి అనంతరం టోల్‌గేట్‌లో ఉన్న వైఎస్ విగ్రహానికి పూలమాలలతో ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ అప్పటి ప్రతిపక్ష హోదాలో ఉన్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని పూర్తి స్థాయిలో ప్రజలతో మమేకం కావాలనే ఉద్దేశ్యంతో ప్రజా సంకల్పయాత్రను చేపట్టారని, ఈనాటికి రాష్ట్ర చరిత్రలో తిరుగులేనిబావుట ప్రజా సంక్షేమానికి 5 సంవత్సరాలు విజయవంతంగా పూర్తయ్యిందని, ఈనాటి వరకు ప్రజలు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన ప్రతి పథకంతోను ఎంతో సంతోష జీవితాన్ని గడుపుతున్నారని, ప్రతి ఇంటికి లబ్ధి చేకూరేవిధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, రాష్ట్రంలోని ఐదు కోట్ల ప్రజల అభిమానాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చూరగొన్నారని ఆయన అన్నారు. అన్నమయ్య జిల్లా రైతు సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజాసేవను దృష్టిలో ఉంచుకొని అప్పటి టిడిపి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను వ్యతిరేకించి ఆనాటి నుండి అసెంబ్లి నుండి బయటకు వచ్చి ప్రజాసేవకు అంకితభావంతో ప్రజా సంకల్పయాత్రను చేపట్టారని ఆయన అన్నారు. వైస్‌ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి మాట్లాడుతూ 5 కోట్ల ప్రజల్లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమాన్ని అమలు చేయడంలో నిత్య కృషీవలుడిగా ఆయన అభివర్ణించారు. రాష్ట్రంలో ప్రతిపక్షాలు లేనిపోని చెడు ఆరోపణలు తప్ప ప్రజలకు చేసిందేమి లేదని ధ్వజారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సుధాకర్‌రాజు, రాష్ట్ర వైసిపి నాయకులు పర్వతం విజయ్‌కుమార్‌రెడ్డి, రమేష్, జడ్‌పిటిసి పాలెంకోట రత్నమ్మ, ఆదాం, సుధాకర్‌రాజు, సర్పంచ్‌లు నాయిని హరిక్రిష్ణారెడ్డి, దొమ్మరాజు సుబ్రమణ్యంరాజు, గోపి, దార్ల చంద్రశేఖర్, యజ్ఞం చంద్రశేఖర్, మార్కెట్‌కమిటి ఛైర్మన్ ముద్దలూరు సుబ్బరామరాజు, రాజగోపాల్, కన్నా, ఎంపిటిసి జనార్ధన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

వంకను భూకబ్జా చేస్తున్నారు IIలో

ఖరీఫ్‌లో తగ్గిన వరిసాగు IIలో

దేవాలయ అభివృద్ధే వైసిపి ధ్యేయం IIIలో

ముగిసిన బ్రహ్మంగారి జయంతోత్సవాలు IVలో

20న జిల్లా స్థాయి నృత్య పోటీలు IVలో

# వైసీపీ సమర్ధతకు, విశ్వాసానికి పెద్దపీట

## ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి



ప్రొద్దుటూరు నవంబర్ 6, ప్రభాతవార్త

గత 12 సంవత్సరాలుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను మోస్తూ పార్టీకి విశ్వాస పాత్రులుగా ఉంటూ సమర్థత కలిగిన వారికే పార్టీ పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు ఆదివారం స్థానిక వైఎస్ఆర్ ఫంక్షన్ హాలులో అట్టహాసంగా నిర్వహించిన ప్రొద్దు టూరు వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ ప్రమాణ స్వీకా రోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చౌడూరుకు చెందిన చిన్నబో రెడ్డి 40 సంవత్సరాల రాజకీయ జీవితంలో 30 సంవత్సరాలు తెలుగుదేశం పార్టీకి సేవ చేశారని కానీ ఆ పార్టీలో తగిన గౌరవం దక్కలేదన్నారు. 2014లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లోకి ఆహ్వానించిన సమయంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కావాలన్నా తన చిరకాల కోరికను వెల్లడించారు. నాడు ఆయనకు ఇచ్చిన మాట మేరకు చిన్న పోరెడ్డి సతీమణి పార్వతమ్మకు చైర్పర్సన్‌గా నియమించి తన మాట నిల బెట్టుకున్నానని గుర్తు చేశారు పార్టీ స్థాపించినప్పటి నుండి అహర్నిశలు పార్టీ అభివృద్ధికై కృషి చేస్తూ విశ్వా స పాత్రులుగా ఉన్న వారిని కమిటీ డైరెక్టర్లుగా నియమించామన్నారు. రాజకీయంగా నియోజక వర్గంలో ఒకరికి పదవిని కట్టబెట్టే ప్రయత్నంలో ఎన్నో ఇబ్బందులు ఉంటాయన్నారు వాటన్నిటిని ఎదుర్కొంటూ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలన్నదే తన అభిప్రాయమని తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు కార్యకర్తలు నిత్యం ప్రజాసేవ చేస్తేనే ప్రజల విశ్వాసాన్ని పొందుతామన్నారు ప్రజల విశ్వాసం పొందినప్పుడే విజయం సాధ్యమవుతుందన్నారు విజయం సాధించడం గొప్ప కాదని దాన్ని నిలబెట్టుకోవడమే ముఖ్యమన్నారు. ప్రజా సేవలో పార్టీ రంగులు కుల మతాలు చూడకూడదని కేవలం పేద రికమే ప్రామాణి కంగా సంక్షేమ పథకాలు అందించాలన్నారు. ప్రతి ఒక్కరికి అన్నం పెట్టే క్రమంలో వడ్డించేది వైసీపీ నాయకులే కావాలన్నారు. ఎప్పటికీ ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డిని చూడాలన్నదే తన ఆకాంక్ష అన్నారు. సంద ర్భంగా ప్రమాణ స్వీకారం చేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ పార్వతమ్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆశీస్సులతో చైర్ పర్సన్‌గా తనని నియమించిన (మిగతా IIవ పేజీలో)

# 2వ అధికార ఉర్దూ భాషకు ప్రాధాన్యత ఏది?

- ఉర్దూ భాషతో లేని ప్రభుత్వ బోర్డులు
- చట్టం అమలైనా పట్టించుకోని అధికారులు





కడప ఏడురోడ్లు, నవంబరు 6, ప్రభాతవార్త: రాష్ట్రంలో ఏపీ మైనార్టీతల కంపోనెంట్ చట్టాన్ని అమలు చేసేందుకు చర్యలు చేపట్టాలని డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా సంబంధిత అధికారులకు ఆదేశించి నేటికి 10 రోజులు అవుతున్నా అమలు కాలేదు. రాష్ట్రం సంగతి దేవుడెరుగు రాష్ట్ర సీఎం జిల్లా వైఎస్ఆర్ కడప జిల్లా, డిప్యూటీ సీఎం ప్రాతిధ్యం వహిస్తున్న కడప నగరంలో అమలవ్వలేదు. జిల్లా కలెక్టర్ కార్యాలయం, జిల్లా ఎస్పీ కార్యాలయం, ఎక్కువ రద్దీగా ఉండే పోలీసు స్టేషన్ల బోర్డులపై ఉర్దూ అక్షరాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆర్టీసీ బస్సుల నేమ్ బోర్డులపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు అన్ని ప్రభుత్వ కార్యాలయాల నామ పలకాలే కాకుండా ప్రభుత్వం ప్రజలకు అందించే సంక్షేమ పథకాలను సైతం ఉర్దూ భాషలో ప్రచురించి తెలపాల్సిన అవసరం ఎంతైనా ఉందని ముస్లిం ప్రజానీకం కోరుతున్నారు.

# రాజంపేటలో దొంగల హల్‌చల్

ఆర్‌ఎస్ రోడ్డులో దుకాణాల్లో వరుస చోరీలు
పోలీసుల అదుపులో ఇద్దరు నిందితులు
సిసి కెమెరాల్లో నిందితులు



పోలీసుల అదుపులో ఎస్‌బిఐ ఎటిఎం నిందితుడు



రాజంపేట అర్బన్, నవంబరు 6 ప్రభాతవార్త

రాజంపేట పట్టణంలో శనివారం రాత్రి దొంగలు హల్‌చల్ చేశారు. జాతీయ రహదారిలోని ఉస్మాన్‌నగర్ సమీపంలోని ఎస్‌బిఐ ఎటిఎం దోచుకొనేందుకు ఓ దుండ గుడు ప్రయత్నించారు. ముందుగా ఎటిఎం వైర్లు కత్తిరించారు. సిసి కెమెరాల్లో ఈ విషయం బయట పడడంతో ఎస్‌బిఐ ప్రధాన కార్యాలయానికి వెళ్లింది. అక్కడి నుంచి ఎటిఎం విభాగానికి సమాచారం అందించడంతో వెంటనే అర్బన్ పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే రంగంలోకి దిగిన అర్బన్ పోలీసులు అనుమానుతున్ని అదుపులోకి తీసుకొన్నారు. అనంతరం రాత్రి ఒంటిగంట సమయంలో ఆర్‌ఎస్ రోడ్డులోని బాలాజీబేకరి, ఎ-1 చికెన్ సెంటర్, కెపిఆర్ రెడిమెడ్‌షాపు, ఓ సైకిల్ షాపులో నింది తులు చోరీకి పాల్పడ్డారు. ఓ దుకాణంలో సిసి కెమెరాల్లో నమోదు అయ్యింది. ఈ మేరకు పోలీసులు సిసి కెమెరాల్లోని దృశ్యాల ఆధారంగా ఓ నిందితుడిని అదుపులోకి తీసు కొన్నట్లు తెలుస్తోంది. కాగా రాత్రివేళ ఆర్‌ఎస్ రోడ్డులో నింది తుడు చోరీకి పాల్పడడం సంచలనం సృష్టించింది. అందు లోను ఒకేరోజు ఎటిఎం, మరో 4 దుకాణాల్లో చోరీలకు పాల్పడడం చర్చనీయాంశమైంది. పట్టణంలోనే ప్రధానమైన ఆర్‌ఎస్ రోడ్డులోనే చోరీలు జరగడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పోలీసుల గస్తీ ఏమైందని ప్రశ్నిస్తు న్నారు. ఇకనైనా రాజంపేట అర్బన్ సిఐ పట్టణంలో ప్రధాన బీట్‌లలో గస్తీని పటిష్టం చేసేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## భక్తి శ్రద్ధలతో గ్యార్మీ పండుగ

వాల్మీకిపురం,నవంబర్ 6 :ప్రభాతవార్త



వాల్మీకిపురంలోని హజరత్ మస్తాన్‌వలీ దర్గాలో ఆదివారం మధ్యాహ్నం గ్యార్మీ పండుగను ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.హజరత్ మహబూబ్ సుభాని వారి జన్మదినాన్ని పురస్కరించుకొని దర్గాలో కమిటి అధ్యక్షుడు సందానీ ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలను ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా రాష్ట్ర మైనార్టీ కమీషన్ చైర్మెన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్ ఖాన్ మరియు పిసిసి కార్యదర్శి ఆఘా మొహియుద్దీన్ చాదర్‌ను సమర్పించారు.పండుగ సందర్భంగా దర్గాలో భక్తి గీతాలను ఆలపించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముతవల్లీలు అబ్దుల్ అజీమ్ సాహెబ్,గఫార్ ఖాన్ సాహశ్రీబ్,రషీద్ సాహెబ్,రషీద్ సాహెబ్,విశ్రాంత ఉపాధ్యాయులు అమీర్ హుస్సేన్,కరీం సాహెబ్,జావాద్ హుస్సేన్,పీలేరు నియోజికవర్గ మైనార్టీ నాయకులు అబ్దుల్ కలీమ్, దర్గా కమిటీ సభ్యులు జబ్బార్ సాహెబ్,గౌస్ ఖాన్,తాహిర్ అలీ,జాకీర్ హుస్సేన్, నాయకులు సైఫుల్లా,అక్బర్ హుస్సేన్,హందు,అహమ్మద్ భేగ్,సాధిక్,షాహిద్ తదితరులు పాల్గొన్నారు.

## మరువలేని మహా యజ్ఞం ప్రజాసంకల్పం

బి.కొత్తకోట, నవంబర్ 6 ప్రభాతవార్త :



వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్ష హోదాలో చేసిన ప్రజా సంకల్ప యాత్ర చేపట్టి నేటితో సరిగ్గా ఐదేళ్లు పూర్తైన సందర్భంగా బి.కొత్తకోట జ్యోతి చౌక్ నందు ఆదివారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంచి పెట్టారు. వైఎస్‌ఆర్ కార్యకర్తలు మాట్లాడుతూ మరువలేనిది మహా యజ్ఞం ప్రజాసంకల్పం అని, అప్పట్లో దేశ రాజకీయాలలోనే ఈ యాత్ర ఓ సంచలనం, చారిత్రాత్మకమని, మళ్లీ రాజన్న రాజ్యం తీసుకురావాలన్న సంకల్పంతో వైఎస్ జిల్లా ఇడుపులపాయలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి సమాధి వద్ద 2917 నవంబర్ 6వ తేదీన వేసిన తొలి అడుగు వందలు, వేలు, లక్షలు, కోట్లాది మంది జనాల మధ్య వారి హృదయాలను స్పృశిస్తూ శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో 2019 జనవరి 9వ తేదీన ముగిసిందని అన్నారు. రాష్ట్రంలోని 13 జిల్లాల్లోని 134 అసెంబ్లీ నియోజకవర్గాలు 231 మండలాలూ 2,516 గ్రామాల మీదుగా 341 రోజుల పాటు 3648 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేసిన ఘనత వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మాలిక్, ఎస్.ఎస్.ఫయాజ్, నక్కా మహేష్, మధుకర్‌రెడ్డి, ఎల్లప్ప, ఉపసర్పంచ్ శంకర, కె.వి.రమణ,పవన్‌రాయల్, షమీవుల్లా, సాబు, సాదిక్, వల్లి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కలికిరిలో వైసిపి నాయకులు సంబరాలు

కలికిరి, నవంబర్ 6 ప్రభాతవార్త :



కలికిరి ఎంపిడిఓ కార్యాలయంలో ఆదివారం మండల ఎంపిపి వేంపల్లి నూర్‌జహాన్ ఆధ్వర్యంలో భారీగా కేక్‌కట్ చేసి వైసిపి నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకొన్నారు. రాష్ట్రంలో పేదల జీవితాలు మెరుగుపడేలా విప్లవాత్మక సంస్కరణలు శ్రీకారం చుట్టి గతంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్ప యాత్రకు ఐదేళ్ళు పూర్తి కావడంతో వైసిపి నాయకులు సంబరాలు జరిపారు. ఈసందర్భంగా రాష్ట్ర వైసిపి నాయకులు ఆదేశాల మేరకు ప్రస్తుతం జగనన్న పాలన ప్రజలకు గుర్తు చేసే విధంగా ఈ కార్యక్రమం చేసినట్లు ఎంపిపి నూర్ జహాన్ పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల జడ్పిటిసి పద్మజాలోకవర్ధన్, మండల వైసిపి కన్వీనర్ చింతల రమేష్‌కుమార్‌రెడ్డి, మండల ప్రత్యేక ఆహ్వానితులు శివయోగి శివాజి, రత్నశేఖర్‌రెడ్డి, జిల్లా వైసిపి ఎస్‌సిసెల్ కార్యదర్శి వి.హరి, వైసిపి యువనాయకులు వేంపల్లి బావాజి, పంచాయితీ వార్డుమెంబర్లు ఖాదర్‌బాషా, విశ్వనాథ్, మండల వైసిపి మైనార్టీ అధ్యక్షులు నూర్ మహమ్మద్, మండల వైసిపి యువనాయకులు రేవన్‌కుమార్, వైసిపి విద్యార్థిసంఘం నాయకులు ఎం.నరేష్, వాలంటీర్లు భానుప్రకాస్, సుబ్రమణ్యం, వైసిపి నాయుకులు శ్యాముల్, గుట్టపాళ్యం సర్పంచ్ ఆర్.వెంకటరెడ్డి వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలి

కలికిరి, నవంబర్ 6 ప్రభాతవార్త:

తెలుగుదేశం పార్టీ తరపున ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కంచెర్ల శ్రీకాంత్‌ను గెలిపించాలని రాజంపేట పార్లమెంటు జిల్లా ఉపాధ్యక్షులు వాసునూరి చంద్రశేఖర్ ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. మండలంలోని గ్రామాల్లో పర్యటిస్తూ పట్టభద్రులుగా నమోదు చేసుకొన్న వారిని సంప్రదించి కంచెర్ల శ్రీకాంత్‌ను గెలిపించాలని ఏపి నాడిని శాసనమండలిలో వినిపించేందుకు తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని గెలిపించాలని చంద్రశేఖర్ కోరుతున్నారు. అతని వెంట టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాదయాత్రపై సంబరాలు

నిమ్మనపల్లె, నవంబర్ 6 ప్రభాతవార్త:

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ చేపట్టిన పాదయాత్ర నేటికి ఐదేళ్ళు పూర్తి అయిన సందర్భంగా మండల కేంద్రమైన నిమ్మనపల్లెలో వైఎస్ఆర్ పార్టీ నాయకులు సంబరాలు జరుపుకొన్నారు. ఈసందర్భంగా స్థానిక సింగల్‌విండో కార్యాలయంలో సిఎం చిత్రపటాన్ని ఉంచి కేక్‌కట్‌చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ కన్వీనర్ రమణారెడ్డి, ఎంపిపి నరసింహులు, ఆర్‌బికె చైర్మెన్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, సింగల్‌విండో అధ్యక్షులు రెడ్డిశేఖర్‌రెడ్డి, నాయకులు శంకరా, గంగాధర్, రవి, మౌళా, నాగరాజ తదితరులు పాల్గొన్నారు. అనంతరం తవళం శివాలయంలోకి వెళ్ళి కార్తీక పౌర్ణమి ఏర్పాట్లపై వీరు పరిశీలించారు.

## రామసముద్రంలో వైసిపి నాయకులు సంబరాలు

రామసముద్రం, నవంబర్ 6 ప్రభాతవార్త :



కలికిరి ఎంపిడిఓ కార్యాలయంలో ఆదివారం మండల ఎంపిపి కుసుమకుమారి ఆధ్వర్యంలో భారీగా కేక్‌కట్ చేసి వైసిపి నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకొన్నారు. రాష్ట్రంలో పేదల జీవితాలు మెరుగుపడేలా విప్లవాత్మక సంస్కరణలు శ్రీకారం చుట్టి గతంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్పయాత్రకు ఐదేళ్ళు పూర్తి కావడంతో వైసిపి నాయకులు సంబరాలు జరిపారు. ఈసందర్భంగా రాష్ట్ర వైసిపి నాయకులు ఆదేశాల మేరకు ప్రస్తుతం జగనన్న పాలన ప్రజలకు గుర్తు చేసే విధంగా ఈ కార్యక్రమం చేసినట్లు ఎంపిపి కుసుమకుమారి పేర్కొన్నారు.కార్యక్రమంలో నాయకులు కొండూరు క్రిష్ణారెడ్డి, నందకుమార్, రాధాక్రిష్ణ, డాక్టర్ ప్రకాష్, సిరాజ్‌బాష, మహబూబ్‌బాషా, క్రిష్ణప్ప, శివ, రెడ్డప్పనాయుడు, ఆనంద, నాగప్ప, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హత్యాయత్నం కేసులో నిందితుడు అరెస్టు

మదనపల్లెక్రైం, నవంబర్ 6 ప్రభాతవార్త :

హత్యాయత్నం కేసులో ఓ నిందితుడుని అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించినట్లు రూరల్ ఎస్ఐ సుధాకర్ చెప్పారు. ఆయన కథనం మేరకు మదనపల్లె మండలం సిటిఎం క్రాస్‌రోడ్డుకు చెందిన శంరప్పపై మూడు రోజుల కిందట అదే ప్రాంతానికి చెందిన సందీప్ పాతకక్షలతో కొడవలితో దాడిచేసి హత్యాయత్నానికి పాల్పడిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో ఘటనలో తీవ్రంగా గాయపడిన శంకరప్పను మెరుగైన వైద్యం కోసం తిరుపతిరుయాకు తరలించారు. శంకరప్ప సందీప్‌ను పలుమారు మందలించడంతో కక్షపెట్టుకొన్న సందీప్ ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు దర్యాప్తులో తేలింది. ఈ కేసులుఓ పరారీలో ఉన్న సందీప్‌ను ఆదివారం అరెస్టు చేసి రిమాండ్‌ఉ తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

## జగనన్న సంకల్పం సూర్తిదాయకం కావాలి

వాల్మీకిపురం,నవంబర్ 6:ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంకల్పం సూర్తిదాయకం కావాలని వాల్మీకిపురం మాజీ జడ్‌పిటిసి చింతల శివానంద్ రెడ్డి,ఉప సర్పంచ్ కేశవ రెడ్డి,మైనార్టీ నాయకులు అబ్దుల్ కలీమ్ అన్నారు. సియం ప్రజా సంకల్ప పాదయాత్ర ఐదేళ్ల పూర్తి అయిన సందర్భంగా స్థానిక దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం స్థానిక చౌడేశ్వరీ వృద్ధాశ్రమంలో అన్నదానం రొట్టెలు,పండ్లును పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాదయాత్ర సూర్పితో ఆశయంతో తిరిగి జగనన్న తిరిగి ముఖ్యమంత్రి చేసేందుకు,ఎంపి పెద్దిరెడ్డి మిధున్ రెడ్డిని,ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలుపొందేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగులమ్మ,వైసిపి నాయకులు శ్రీధర్ రాయల్,ఆనంద్,శివారెడ్డి,శ్రీనివాసులు, రఘు,రమేష్,చికెన్ మస్తాన్,సైపుల్లా,అమీన్ పీర్,మదన్ మోహన్ రెడ్డి,రవి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంకల్పయాత్రకు ఐదేళ్లు

కేవి.పల్లె, నవంబరు 6 ప్రభాతవార్తః

ప్రజాసంకల్పయాత్రకు ఐదేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా మండల కేంద్రంలో జడ్పీటీసీ గజ్జల శ్రుతి ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ప్రజా ప్రతినిధులుతో కలసి కేకు కట్‌చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి పదవిలోకి రాకముందు పాదయాత్రలో చేసిన హామీలను అన్ని అమలుపరిచారని, ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకున్నారని రాష్ట్రాభివద్ది సీఎం జగన్‌తోనే సాధ్యం కావున ప్రజలు మళ్లీల సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదిస్తారని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కనీ ్వనర్ వెంకటరమణారెడ్డి,గజ్జల శీనురెడ్డి, తదితర వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సంకల్పయాత్రకు ఐదేళ్లు పూర్తి

### ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

పీలేరు, నవంబరు 6ప్రభాతవార్తః

ప్రజా సంకల్పయాత్రకు ఐదేళ్లు పూర్తైన సందర్భంగా ఆదివారం మండలంలోని జాండ్ల పంచాయతీలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన పాదయాత్ర 5 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా కేసు కట్‌చేసి కార్యకర్తలుకు పంచిపెట్టారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను పూర్తిచేశారు. సంక్షేమ పథకాలే కాకుండా మిగిలిన పథకాలు అమలుచేశారన్నారు. సంక్షేమ పథకాలలో నే కాకుండా అన్ని రంగాలలో అభివద్ది చెందిందన్నారు. భవిష్యత్తులో కూడా జగన్‌తోనే సాధ్యం అన్నారు. మళ్లీ రాష్ట్రానికి సీఎం జగన్ కావడం తధ్యం అన్నారు. మండల కన్వీనర్ దండు జగనహో సర్పంచి హబీబ్‌బాషా, నీలిమ, ఎంపీటీసీ వెంకటరమణ నరసింహారెడ్డి, నాయకులు మల్లికార్జున రెడ్డి, చక్రపానిరెడ్డి, కాలనీ చిన్న , హబీబ్, ఉదయ్, ఆనంద, అంజి, తిరుపాల్ మదనమోహన్ నాయుుడు, తదితరులు పాల్గొన్నారు.

## భార్యతో గొడవపడి వ్యక్తి ఆత్మహత్య

మదనపల్లెక్రైం, నవంబర్ 6 ప్రభాతవార్త :



భార్యతో గొడవడి మనస్థాపం చెందిన అయ్యప్పమాల వేసిన భక్తుడు పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకొన్నాడు. ఈ సంఘటన రామసముద్రం మండలంలో చోటు చేసుకొంది. పోలీసుల కథనం మేరకు గుంతలపేటకు చెందిన చంద్రమోహన్(35) భవన కార్మిక మేస్త్రీగా పనిచేసేవాడు. ఇతను నాలుగు రోజుల క్రితం అయ్యప్పమాట ధరించాడు. అయితే మాలలోనే మద్యం సేవించడంతో సహచర భక్తులు మందలించారు. అయినా పద్దతి మారకపోగా శనివారం రాత్రి మద్యం సేవించి ఇంటికి రావడంతో భార్య ప్రశ్నించింది. ఈ క్రమంలో ఇద్దరి మధ్య మాటామాటా పెరిగి మనస్తాపంకు గురైన చంద్రమోహన్ పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు యత్నించాడు. గమనించిన స్థానికులు బాధితున్ని 108లో మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు. పరిస్తితి విషమించడంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబంలో విషాదచాయలు అలుకొన్నాయి. మృతునికి భార్య, కుమారుడు కలరు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## జూనియర్ సివిల్ జడ్జి చంద్రశేఖర్‌రెడ్డికి సన్మానం

కురబలకోట, నవంబర్ 6 ప్రభాతవార్త :



జూనియర్ సివిల్‌జడ్జిగా ఎంపికైన ముదివేటి చంద్రశేఖర్‌రెడ్డికి ఆదివారం కురబలకోట మండలం అడివిపల్లెలో సన్మానకార్యక్రమం నిర్వహించారు. చంద్రశేఖర్‌రెడ్డి ఇటీవల జరిగిన జూనియర్ సివిల్ జడ్జి పరీక్షల్లో జడ్జిగా ఎంపికైన విషయం విధితమే. చంద్రశేఖర్‌రెడ్డి స్వగ్రామమైన కడపక్రాస్ అడివిపల్లెకు ఆదివారం కుటుంబసభ్యులతో విచ్చేశారు. మొదట ఆయన ముదివేడులో శ్రీదండుమారెమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలునిర్వహించారు. అనంతరం అడవిపల్లెలో బంధువులు, కుటుంబసభ్యులు, ఆత్మీయులు కలసి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అంగళ్ళు గ్రామ సెక్రటరీ ఎంజిటి ప్రసాద్, ఎస్‌టీయూ నాయకులు నాగరాజునాయుడు, వైకాపా నాయకులు ముదివేటి శివశంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

## జేఎన్‌టియు యూనివర్శిటి టీమ్‌కు మిట్స్ విద్యార్థులు

కురబలకోట, నవంబర్ 6 ప్రభాతవార్త :



జేఎన్‌టియు యూనివర్శిటి బాస్కెట్‌బాల్ టీమ్‌కు మిట్స్ విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. జేఎన్‌టియు ఇంటర్ యూనివర్శిటి బాస్కెట్‌బాల్ టీమ్‌కు బిటెక్ విద్యార్థులు బరద్వాజ్, క్రిష్ణా, లక్ష్మీతన్విజాలు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఈటీమ్‌లో వారు పాల్గొని ఆడుతారని తెలిపారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ విజయభాస్కర్‌చౌదరి, ఈడి కీర్తినాదేళ్ళ, దామోదరన్‌లు అభినందించారు.

## ఇందిరమ్మ కాలనీలో కార్డెన్ సర్చ్

పీలేరు, నవంబరు 6 ప్రభాతవార్తః



ప్రజల సహకారంతో నేరలను అరికట్టవచ్చని పీలేరు ఇన్‌చార్జి సీఐ బి.ఎన్.సురేష్ అన్నారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు ఆదివారం స్థానిక చిత్తూరు రోడ్డు ఇందిరమ్మ కాలనీలో కార్డెన్‌సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ నేరాలు, దొంగతనాలు, అపరిచిత వ్యక్తులుపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. కాలనీలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం రికార్డులు సక్రమంగా లేని 20 వాహనాలను సీజ్‌చేసినట్లు సీఐ తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ నరసింహుడు, లోకేశ్వరరెడ్డి, బింధుమాధవి, పోలీసులు పాల్గొన్నారు.

## పేద రైతులు ఉద్యాన పంటలు సద్వినియోగం చేసుకోవాలి

### – వైస్‌చాన్సలర్ రాజారాం

ఓబులవారిపల్లె, నవంబరు 6, ప్రభాతవార్త:



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యానవన పంటల సాగుకు ఎంతో ఖర్చు చేసి దళితుల అభివృద్ధికి ఎస్సీ సబ్ ప్లాన్ కింద పండ్ల మొక్కలు, ఎరువులు అందజేస్తున్నారని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తిరుపతి ఉద్యానవన యూనివర్శి వైస్‌ఛాన్సలర్ రాజారాం అన్నారు. ఆయన పేద రైతులనుద్దేశించి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతుల కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తోందని ఆ పంటల ద్వారా రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెంది ఈ అవకాశాలు అర్హులందరూ సద్వినియోగం చేసుకుంటే అన్ని విధాలా ఈ స్కీంకు ఎంతో మంచి పేరు వస్తుందన్నారు. ముందు ముందు దళిత రైతులకు అనేక పండ్ల మొక్కలు కూడా పంపిణీ చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ డా.నాగరాజు, డా.శ్రీనివాసులురెడ్డి, ముకుందా లక్ష్మి, డా.శ్రీనివాసులు, గోపీ తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీలకు అవకాశం కల్పించాలని కోరిన మస్తాన్

### పరిశీలిస్తామని చంద్రబాబు హామీ

మదనపల్లె, నవంబర్ 6 ప్రభాతవార్త:



ఏం మస్తాన్...ఎలా ఉన్నావ్...ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. పార్టీ అభివృద్ధికి పాటుపడాలని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు మస్తాన్‌కు దిశానిర్దేశం చేశారు. శనివారం అమరావతిలోని టిడిపి పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడును రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు ఎస్.ఎ.మస్తాన్ మర్యాదపూర్వకంగా కలిశారు. చంద్రబాబు మస్తాన్‌ను చూడగానే ఆప్యాయంగా చిరునవ్వుతో ఏం మస్తాన్ ఎలా ఉన్నావ్.. నియోజకవర్గంలో పార్టీ పరిస్థితులు ఎలా ఉన్నాయి. పార్టీకి పూర్వం నుంచి టిడిపికి కంచుకోటని ఈసారి అందరూ కలసికట్టుగా పనిచేసి టిడిపి పార్టీ జెండాను రెపరెపలాడించాలని సూచించారు. ప్రజల్లో ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉందని, గతంలో టిడిపి చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. అనంతరం ఎస్ఎ మస్తాన్ నియోజకవర్గంలో నెలకొన్న పరిస్థితులను పార్టీ అధినేతకు వివరించారు.

**మదనపల్లెను మైనార్టీలకు కేటాయించాలి :**

రానున్న ఎన్నికల్లో మదనపల్లె నియోజకవర్గాన్ని మైనార్టీలకు కేటాయించాలని టిడిపి రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు ఎస్.ఎ.మస్తాన్ నారా చంద్రబాబునాయుడును అభ్యర్థించారు. నియోజకవర్గంలో అధికసంఖ్యలో మైనార్టీలు ఉన్నారని ఒక్క అవకాశం కల్పిస్తే తప్పక విజయం సాధిస్తారమని వివరించారు. దీనిపై చంద్రబాబునాయుడు స్పందిస్తూ మైనార్టీల సంక్షేమానికి టిడిపినే పెద్దపీట వేసిందని, మైనార్టీలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత టిడిపికే దక్కుతుందన్నారు. అనంతరం పార్టీ అధ్యక్షులు అచ్చంనాయుడు, ముఖ్య నాయకులు కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి, షరీఫ్, వర్ల రామయ్యలను కలిశారు.

## మాజీ ఉపరాష్ట్రపతిని కలిసిన డిఆర్ బ్రదర్స్

మదనపల్లె, నవంబర్ 6 ప్రభాతవార్త :



మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు ఆత్మీయ సదస్సు ఒంగోలులో జరిగిన సభకు మదనపల్లెలోని డిఆర్ బ్రదర్స్ డిఆర్ జగదీష్, డిఆర్ తులసి ప్రసాద్‌లకు ఆహ్వానం అందింది. ఈ మేరకు వారు ఆహ్వానం మేరకు మర్యాదపూర్వకంగా వారితో పాటు శివకుమార్ ఈ సదస్సులో పాల్గొని వెంకయ్యానాయుడుకు శాలువతో సన్మానించారు. ఇందులో భాగంగా శ్రీవేంకటేశ్వరస్వామి తీర్థ ప్రసాదాలు కూడా అందజేశారు.

## ఆశా కార్యకర్తలను ఉద్యోగులుగా గుర్తించాలి

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనలక్ష్మి

మదనపల్లె, నవంబర్ 6 ప్రభాతవార్త :



ఆశా కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఏపి ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ధనలక్ష్మి డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఏపి ఆశా వర్కర్స్ యూనియర్ అన్నమయ్య జిల్లా ప్రథమ మహాసభ జరిగింది. ఈ సమావేవంకు హాజరైన కార్యదర్శి ముందుగా సిఐటియు జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆశా వర్కర్స్‌ను కార్మికులుగా గుర్తించి గౌరవ వేతనం రూ.26వేలకు పెంచాలని సూచించారు. పనిభారాన్ని తగ్గించి సెలవులు, మెడికల్ లీవులు, సమయానికి టిఏ, డిఏలను చెల్లించాలని కోవిడ్ అలవెన్స్‌లు చెల్లించాలని కోరారు.కార్యక్రమంలో ఏపి ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు శ్రీనివాసులు, సిఐటియు జిల్లా కన్వీనర్ రామాంజులు, హరిశర్మ, ఆశావర్కర్ల సంఘం నాయకులు జయమ్మ, సుహాసిని, పాతిమా, మెహరున్నీసా, రాజేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

## రఖీబ్‌షావలీ దర్గా ఆస్తుల రక్షణకై అఖిలపక్ష కమిటీ ఏర్పాటు

### – టీడీపీ అమీర్‌బాబు

కడప ఏడురోడ్లు, నవంబరు 6, ప్రభాతవార్త:



స్థానిక రకీబ్‌షా వలీ దర్గా స్థలాన్ని తరుచూ కబ్జాకు గురవుతుండడంతో ఆదివారం టీడీపీ నాయకులు అమీర్‌బాబు ఆధ్వర్యంలో అఖిలపక్ష నాయకులు దర్గా ఆవరణలో సమావేశమయ్యారు. దర్గా కమిటీ 2 వర్గాలుగా ఏర్పడిందని, దర్గా కమిటీలతో నిమిత్తం లేకుండా దర్గా ఆస్తుల పరిరక్షణ బాధ్యతను అఖిలపక్షం చేపడుతుందని ఏకగ్రీవంగా తీర్మానించారు. దర్గా ఆస్తుల పరిరక్షణకై ఎంత వరకైనా పోరాడతామన్నారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు అమీర్‌బాబు, కాంగ్రెస్ నాయకులు మహ్మద్ అలీఖాన్, సీపీఐ బాదుల్లా, ఎస్‌డీపీఐ జాకీర్, ఆర్‌సీపీ మగ్బుల్, ప్రజా సంఘాల నాయకులు బాబు బాయ్, దస్తగిరి, జేకే ఖాదర్ బాషా, స్థానిక పెద్దలు అఖిలపక్షం కమిటీ సభ్యులుగా పాల్గొన్నారు.

## అనారోగ్యంతో విద్యార్థి మృతి

ఓబులవారిపల్లె, నవంబరు 6, ప్రభాతవార్త:



మండలంలోని కడప - చెన్నై ప్రధాన రహదారిలో గల సంజీవపురం గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న లక్ష్మికిశోర్(13) ఫిట్స్ వచ్చి అనారోగ్యంతో ఆసుపత్రి చేరే లోపు మృతి చెందినట్లు ఓబులవారిపల్లె ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. ఆయన వివరాల మేరకు మృతి చెందిన విద్యార్థి క్లాస్ రూంలో కూర్చొని ఉండగా ఒక్కసారిగా చేతులు నీలక్కపోయి నోటి నుంచి నురుగు వచ్చి ఫిట్స్ రావడంతో ఫిట్స్‌లోనే గుండెపోటు రావడంతో మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారని కేసు నమోదు చేసి శవ పరీక్ష కోసం రాజంపేట ప్రభుత్వాసుపత్రికి తరలించామన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ ప్రభావతి వివరాల మేరకు క్లాసు రూంలో మృతి చెందిన విద్యార్థి కిశోర్ స్నేమితులతో కూర్చొని ఉండగా ఒక్కసారిగా ఫిట్స్ వచ్చి అనారోగ్యానికి గురి కావడంతో ఆటోలో మంగంపేట ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మృతి చెందాడని తెలిపారు. బాలుడిది ఐలరాజుపురంలోని దళితవాడ అన్నారు. సమాచారం విద్యార్థి కుటుంబ సభ్యులకు తెలిపామన్నారు. దీంతో బంధువులు, స్నేహితులు శోకసంద్రంలో మునిగిపోయారు. అభం శుభం తెలియని బాలుడు మృతి చెందడంతో కుటుంబ సభ్యులు, పాఠశాల యాజమాన్యం విద్యార్థి ఆరోగ్యం గురించి అన్ని విషయాలు తెలిశాయా లేదా అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు.

## గుండెపోటుతో టిడిపి నేత మృతి

మదనపల్లెక్రైం, నవంబర్ 6 ప్రభాతవార్త:

గుండెపోటుతో టిడిపి సీనియర్ నేత మృతి చెందాడు. మదనపల్లెకు చెందిన పులిమోహన్(70) టిడిపి ఆవిర్భావం నుంచి పార్టీలో కీలక నాయకునిగా కొనసాగుతూ వచ్చారు. గతంలో ఉమ్మడి చిత్తూరుజిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా, మదనపల్లె పట్టణ అధ్యక్షులుగా పనిచేశారు. టిడిపి పార్టీ బలోపేతానికి శాయశక్తులా కృషి చేశారు. ఆదివారం బాత్‌రూమ్‌కు వెల్లిన ఆయనకు గుండెపోటు రావడంతో అక్కడే కుప్పకూలిపోయాడు. గమనించిన కుటుంబీకులు మోహన్‌ను హుతాహుటిన జిల్లా ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు పరీక్షించి దారిలో మృతి చెందినట్లు నిర్ధారణ చేశారు. ఈయనకు భార్య, ముగ్గురు పిల్లలు కలరు. విషయం తెలుసుకొన్న మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్, తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు, నేతలు ఎస్.ఎ.మస్తాన్ జయరామ్‌నాయుడు, ఆర్‌జె.వెంకటేష్, కార్యకర్తలు పెద్దసంఖ్యలో మోతీనగర్‌లోని మోహన్ స్వగృహానికి చేరుకొని నివాళులర్పించారు.

## 25 లీటర్ల సారాయి స్వాధీనం : కేసు నమోదు

పీలేరు,నవంబరు 6ప్రభాతవార్త :

మండలంలోని మర్రిమాకులపల్లె తాండా గ్రామం చుట్టుపక్కల గల అటవీ ప్రాంతంలో దాడులు నిర్వహించగా 25లీటర్లు సారాయి స్వాధీనం చేసుకుని కేసు నమోదుచేసినట్లుల ఎస్ఈబీ ఎస్సై లక్ష్మీనరసయ్య, సిబ్బంది స్పెషల్‌పార్టీ సిబ్బంది పల్గొన్నారు.

## సీఎం జగన్ చేసిన పాదయాత్ర స్ఫూర్తిదాయకం

తంబళ్లపల్లె, నవంబరు 6, ప్రభాతవార్త:



రాష్ట్ర సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నాడు పాదయాత్ర చేసి అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచారని మండల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ నారాయణరెడ్డి, వైకాపా మండల అధ్యక్షుడు రేపన చౌడేశ్వరలు తెలిపారు. ఆదివారం రా ష్ట్ర సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తంబళ్లపల్లె ప్రాంతంలో పాదయాత్ర చేసిన ఐదేళ్లు గడిచి న సందర్భంగా కార్యకర్తలు పెద్దఎత్తున సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నాడు జగన్ పాదయాత్రలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనా థ్‌రెడ్డికి ప్రజలు బ్రహ్మరథం పట్టి జిల్లాలోని అత్యధిక మెజార్టీ అందించినట్లు చెప్పారు. సీఎం నాడు ప్రజలికిచ్చిన మాటకు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి కట్టుబడి తూచా తప్పకుండా తంబళ్లపల్లె అభివృద్ధికి ఎనలేని సేవ చేసి ప్రజల మనిషిగా గుర్తింపు పొందినట్లు కొనియాడారు. తొలుత క్రాస్ రోడ్డులో వైఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పాలాభిషేకం, పూజలు నిర్వహించి భారీ కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి చేసిన అభివృద్ధి ఎమ్మెల్యే చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ములకలచెరువు మార్కెట్ కమిటీ ఛైర్మన్ రజిని సురేంద్ర, సర్పంచుల సంఘం అధ్యక్షుడు సుదాకర్‌రెడ్డి, గుండ్లపల్లి సర్పంచ్ మౌలాలి, కోటిరెడ్డి, ఎర్రగుండ్ల శివారెడ్డి, సింగల్ విండో మాజీ డైరెక్టర్ నరేందర్‌రెడ్డి, మెడిక ల్ నారాయణరెడ్డి, బీసీ నాయకుడు రామ్మూర్తి, యువనేత కల్యాణ్, ఎంపీటీసీలు కరీం, సరోజమ్మ, కరీముల్లా, విశ్వనాథ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేవాలయాల అభివృద్ధి వైసీపీ ప్రభుత్వ ధ్యేయం

### – ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి

పెద్దతిప్పసముద్రం, నవంబర్ 6 ప్రభాతవార్త :





పవిత్రమైన దేవాలయాల అభివృద్ధి కోసం వైసీపీ ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని తంబళ్లపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి అన్నారు. పీటీఎం మండలానికి చెందిన తుమ్మరకుంట గ్రామపంచాయతీలో గల శ్రీమల్లేశ్వరస్వామి గుట్టపై వెలసిన దేవస్థానం పున:నిర్మాణం కోసం ఆదివారం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి తుమ్మరకుంట, నవాబుకోట గ్రామాల ప్రజల సమక్షంలో వేదపండితులతో ఘనంగా భూమి పూజ కార్యక్రమాలను నిర్వహించారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు చాలా ఉత్సాహంగా బాణా సంచాలు పేలుస్తూ జై జగన్‌మోహన్‌రెడ్డి, జైజై వైఎస్‌ఆర్ పార్టీ అంటూ నినాదాలు చేశారు. తుమ్మరకుంటకు చేరుకున్న ఎమ్మెల్యేకు ఆ గ్రామాల ప్రజలు స్వాగతం పలికారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రజలతో కలసి సమీపంలో గుట్టలో పిలిచిన మల్లేశ్వరస్వామి చేరుకుని వేదపండితులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గుట్టపై వెలసిన మల్లేశ్వరస్వామి ఆలయం వద్ద చుట్టుపక్కల గ్రామ ప్రజలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధి కోసం వైసీపీ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పేద, బలహీన వర్గాల వారు సుఖసంతోషాలతో జీవిస్తున్నారని తెలిపారు. శ్రీమల్లేశ్వరస్వామి దేవాలయ అభివృద్ధి కోసం కృషి చేస్తామని అన్నారు. దేవాలయానికి గుట్టపై రహదారితో పాటు అన్ని మౌళిక వసతులు ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపడుతామని ఆయన అన్నారు. సమాజంలో ప్రతి వ్యక్తిలో సేవా గుణం ఉండాలని అన్నారు. అభివృద్ధిలో తంబళ్లపల్లె నియోజకవర్గం అభివృద్ధి పథకాలతో మొదటి స్థానంలో ఉందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మహమ్మద్, జడ్పీటీసీ ఉంగరాల శివన్న, సింగిల్‌విండో ఛైర్మన్ సుబ్రహ్మణ్యంరెడ్డి, సర్పంచులు లోకేష్‌రెడ్డి, సుబ్బిరెడ్డి, పూల గిరీష్, అనసూయ మంజునాథరెడ్డి, మధుకర్‌రెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి అయూబ్, యంగ్ ఇండి యా సేవా సంస్థ అధ్యక్షుడు రాజశేఖర్, ఎంపీటీసీలు రవి, కార్యం చంద్ర, కేశవ, వైస్ ఎంపీపీ శోభాశంకర్, జిల్లా మానిటర్ సభ్యులు కె.వి.రమణ, యువ నాయకు లు రవిచంద్రారెడ్డి, నక్క మహేష్, జబీర్, పాగొండ రఫీ, ఆలయ నిర్వహణ గ్రామ పెద్దలు, శ్రీనివాసులురెడ్డి, ఆంజనేయరెడ్డి, బాబురెడ్డి, విశ్వనాథరెడ్డి, రామ సుబ్బారెడ్డి, మంజునాథ్‌రెడ్డి, రామచంద్రా, కోఆప్షన్ సభ్యులు ఖాదర్‌వలీ, వైసీపీ నాయకులు వెంకట్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర చరిత్రను మలుపు తిప్పిన మరపురాని యాత్ర

**పులివెందుల రూరల్, నవంబరు 06, ప్రభాతవార్త :**



రాష్ట్ర చరిత్రను మలుపు తిప్పిన మరపురాని యాత్ర ప్రజా సంకల్పయాత్ర అని, అణగారిన వర్గాలకు నేనున్నానంటూ భరోసా కల్పించిన జననేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి అన్నారు. మహాసంకల్పయాత్ర ఐదేళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా వైఎస్ఆర్‌సీపీ నాయకుల ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ బస్టాండు కూడలి వద్ద గల వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైఎస్ మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ నత యాత్రలో ప్రజా సమస్యలను తెలుసుకుని వాటిని మేనిఫెస్టోలో పెట్టి 98శాతం పూర్తి చేశారని, రాష్ట్రంలో సంక్షేమానికి నాంది పలికి భావితరాల అభివృద్ధికి బాటలు వేసేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, రాష్ట్ర సివిల్ సప్లైస్ డైరెక్టరు గంగాధర్ రెడ్డి, రెండో వైస్‌ఛైర్మన్ హఫీజ్, తదితరులు పాల్గొన్నారు.

# రాజంపేట అయ్యప్ప ఆలయంలో మండలపూజ మహోత్సవం ప్రారంభం

**ఈనెల 16న పడిపూజ : 26న అయ్యప్ప గ్రామోత్సవం**

**రాజంపేట అర్బన్, నవంబరు 6 ప్రభాతవార్త**



పవిత్ర కార్తీకమాసంలో అయ్యప్ప మండల పూజ మహోత్సవాలు రాజంపేట పట్టణం జాతీయ రహదారిలోని అయ్యప్ప ఆలయంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. కార్తీకమాసాన్ని పురస్కరించుకొని మండల పూజ కార్యక్రమాన్ని ఆలయ కమిటి ముం



దే ప్రారంభించింది. శబరిమల ఆలయంలో ఈనెల 16న ఆలయ తలుపులు తెరచి మండల పూజ ప్రారంభించేరోజునే రాజంపేట అయ్యప్ప ఆలయంలో కూడ మండల పూజ మహోత్సవాన్ని నిర్వహిస్తారు.16వ తేది రాత్రి పవిత్ర పదునెట్టాం బడికి(18 పడికట్లు) పడిపూజను నిర్వహిస్తారు. ఈ పడిపూజకు రాజంపేట పరిసర ప్రాంతాల్లోని భక్తులు తరలిరావాలని ఆలయ కమిటి అధ్యక్షుడు తుమ్మలపెంట ప్రకాష్, గురుస్వాములు సత్యనారాయణ, నాగరాజు, డైరెక్టర్ వెంకటేశ్వర్‌రెడ్డిలు కోరారు. అలాగే ఈనెల 26న అయ్యప్పస్వామి గ్రామోత్సవం అంగరంగ వైభవంగా జరుగుతుందన్నారు. మండల పూజ ప్రారంభించిన నేపథ్యంలో ప్రతి రోజు ఆలయంలో రాత్రి అయ్యప్ప భక్తులకు బిక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ప్రతిరోజు రాత్రి 7 గంటల నుంచి 10 గంటల వరకు అయ్యప్ప భక్తులు భజనల్లో భక్తిశ్రద్ధలతో పాల్గొంటున్నారు. అనంతరం స్వాములకు బిక్షను ఏర్పాటు చేస్తున్నారు. అన్నదాన కార్యక్రమానికి దాతలు సహకరించాలని ఆలయ కమిటి కోరింది.

# ఎన్‌టిఆర్ కాలనిలో పోలీసుల నాకాబంది

**జరిమానా కట్టకుండా తిరిగేవారి నుంచి వసూళ్లు**

**రాజంపేట అర్బన్, నవంబరు 6 ప్రభాతవార్త**



రాజంపేట పట్టణం కూచివారిపల్లె పంచాయతిలోని ఎన్‌టిఆర్ కాలనీలో ఆదివారం రాజంపేట రూరల్ సిఐ పుల్లయ్య ఆధ్వర్యంలో మన్నూరు పోలీసులు నాకాబంది నిర్వహించారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారన్న సమాచారంతో ఆకస్మికతనిఖీలు చేశారు.110 వాహనాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. అక్రమ మద్యం, గుట్కా అమ్మకాలు, నిల్వలు ఉంటే కఠినచర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా తిరిగి పోలీసులు జరిమానా విధించినా కట్టకుండా తప్పించుకొని తిరుగుతున్న వారినుంచి రూ.20వేలు జరిమానాను వసూళ్ల చేశారు. రుణ యాప్‌ల గురించి వివరించారు. కార్యక్రమంలో మన్నూరు ఎస్‌ఐ బత్సవత్సలం, పుల్లంపేట ఎస్‌ఐ సుబ్బారెడ్డి, అర్బన్ ఎస్‌ఐ లక్ష్మీ ప్రసాద్‌రెడ్డి, 50 మంది పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర చరిత్రను తిరగరాసిన పాదయాత్ర

**వైఎస్సార్ విగ్రహాలకు ఘన నివాళులు – ఎమ్మెల్యే డా॥ సుధ**

**బద్వేలు అర్బన్, నవంబరు 06 ప్రభాతవార్త :**



రాజకీయాల్లో ఉన్నపుడు కొన్ని విలువలు విశ్వసనీయత తప్పకుండా ఉండాలని ఎమ్మెల్యే డా॥ సుధ, మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం వైఎస్సార్ సీపీ అధినేత వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్ప యాత్ర 5 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా బద్వేలు పట్టణంలోని పలు చోట్ల వైఎస్సార్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరైన ఎమ్మెల్యే డా॥ సుధ, మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి, ఏపి సివిల్ సప్లయ్స్ కార్పోరేషన్ డైరెక్టర్ గుర్రంపాటి సుందరరామి రెడ్డి లు రాష్ట్ర మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మొదలుపెట్టిన ప్రజా సంకల్ప యాత్ర 5 సంవత్సరాలు నేటికి పూర్తి కావడం సంతోషకరం అన్నారు. 13 జిల్లాలలో 134 నియోజకవర్గాలు, 231 మండలాలు, 2516 గ్రామాలు, 66 నగరాలు, 3648 కిలోమీటర్ల మేర రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా సంకల్ప యాత్ర చేపట్టి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి ప్రజా సంకల్ప యాత్రలో ప్రజలకు ఇచ్చిన మాటను తప్పకుండా అనతి కాలంలోనే అమలుచేసిన నవరత్నాల పథకాలలో ప్రభుత్వం ఏర్పడిన 40 నెలల్లోనే 90 శాతం నెరవేర్చిన ఘనత ఒక్క ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. కుల, మతాలకు, పార్టీలకు అతీతంగా ప్రజా సంక్షేమ పథకాలు సచివాలయాలు, వాలంటీర్ల ద్వారా ప్రతి ఇంటి ముంగిటకే చేరే విధంగా గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రవేశపెట్టడం ఎంతో శుభ పరిణామం అన్నారు. రాష్ట్రం విడిపోయి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ ఎక్కడ కూడా ప్రజలకు ఇచ్చిన హామీలలో వెనకడుగు వేయకుండా నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. బద్వేలు మున్సిపాలిటీని కూడా అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి రూ.500 కోట్లు ప్రత్యేక నిధులు విడుదల చేయడం కూడా జరిగిందన్నారు. అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌కు దక్కిందన్నారు. ముఖ్యంగా మున్సిపాలిటీ పరిధిలో కొద్దిపాటి వర్షం పడినా ఏ వార్డులో కూడా కాలు పెట్టలేని పరిస్థితి గతంలో ఉండేదని, ప్రస్తుతం ముఖ్యమంత్రి విడుదల చేసిన రూ.130 కోట్ల ప్రత్యేక నిధులతో పట్టణంలో అనేక చోట్ల సీసీ రోడ్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై హర్షం వ్యక్తం చేస్తూ గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు వైస్ ఛైర్మెన్ నాగం సుబ్బారెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మెన్లు గోపాలస్వామి, సాయికృష్ణ, పశ్చిమ కన్వీనర్ యద్దారెడ్డి, వైసీపీ నాయకులు బంగారు శీనయ్య, సింగసాని శివయ్య, కౌన్సిలర్లు భూమిరెడ్డి ఓబుల్ రెడ్డి, పుత్తా శ్రీరాములు మరియు సరిటాల మౌలాలి, రాగిమాను ప్రతాప్ కుమార్, పంగా చెన్నకృష్ణారెడ్డి, వాకమళ్ళ నారాయణ రెడ్డి, షేక్ ఉమ్మర్, వాకమళ్ళ రంగారెడ్డి, రమణారెడ్డి, ఫ్రూట్స్ షఫితో పాటు పలువురు వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# నేడు రాజంపేటలో కార్తీక దీపోత్సవం

**రాజంపేట అర్బన్, నవంబరు 6 ప్రభాతవార్త**



పవిత్ర కార్తీకమాసోత్సవాన రెండో సోమవారం నేడు రాజంపేట మండలంలోని శివాలయాల్లో కార్తీకదీపోత్సవాన్ని నిర్వహించేందుకు ఆలయాలను ముస్తాబు చేస్తున్నారు. వరద విలయానికి అతలాకుతలమైన మందపల్లెలో అన్నపూర్ణదేవి ఆలయంలో కార్తీక మాసోత్సవ వేడుకలకు ఏర్పాట్లు చేశారు. అలాగే తాత్కాలికంగా ప్రతిష్ఠించిన శివాలయంలో కూడ కార్తీక సోమవారం వేడుకలను నిర్వహించనున్నారు. గుండ్లూరు అగస్త్యేశ్వరస్వామి ఆలయంల, అత్తిరాల త్రేతేశ్వరస్వామి ఆలయం, తాళ్లపాకలోని సిద్దేశ్వరాలయం, రాజంపేట పట్టణంలోని రామలింగేశ్వరస్వామి ఆలయం, ఊటుకూరులోని భక్తకన్నప్ప జన్మస్థలిలోను కార్తీక దీపోత్సవ వేడుకలను నిర్వహించనున్నారు. పౌర్ణమి గడియలు కూడ నేటినుంచి ప్రారంభంకానున్న నేపథ్యంలో కార్తీక దీపోత్సవాన్ని నేడే నిర్వహిస్తున్నారు. మంగళవారం చంద్రగ్రహణం కావడంతో కార్తీక దీపోత్సవాన్ని కార్తీక పౌర్ణమినాడే నిర్వహిస్తున్నారు.

# రాజంపేటలో చోరీకి గురైన 3 మోటారుసైకిళ్లు స్వాధీనం

**రాజంపేట అర్బన్, నవంబరు 6 ప్రభాతవార్త**

రాజంపేట పట్టణంలో ఈనెల 1, 2, 3 తేదీల్లో చోరీకి గురైన 3 మోటారు వెహికల్స్‌ను రాజంపేట అర్బన్ పోలీసులు కనుగొన్నారు. కొలిమివీధిలో 1, 2 తేదీల్లో, 3వ తేదీల్లో బోయపాళెంలో మరో మోటారుబైకును నిందితులు చోరీ చేశారు. బాధితుల నుంచి ఫిర్యాదులు అందుకొన్న అర్బన్ సిఐ నరసింహరాజు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. ఈడిగపాళెంకు చెందిన షేక్ కాలేషా, షేక్ ఉమర్, బోయనపల్లెకు చెందిన సింగమనేని సుబ్రమణ్యంలను అదుపులోకి తీసుకొని వారి నుంచి మోటారుబైకులను స్వాధీనం చేసుకొన్నట్లు సిఐ నరసింహరాజు ఒక ప్రకటనలో తెలిపారు. నిందితులను రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు.

# కార్తీక సోమవారానికి శివాలయం శోభ

**రైల్వేకోడూరు, నవంబరు 6 ప్రభాతవార్త**



రైల్వేకోడూరు పట్టణంలోని శివాలయంలో కార్తీక సోమవారాన్ని పురస్కరించుకొని ఆదివారం దేవాలయం ప్రాంగణంలో అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేసినట్లు భుజంగేశ్వరస్వామి దేవాలయ ఛైర్మన్ పోకల సుబ్బరాయుడు అన్నారు. ఆదివారం స్థానిక శివాలయంలో పరిసరాల పరిశుభ్రత భక్తులకు ఏర్పాట్లను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేశామని, భక్తులు ప్రతి సోమవారం సాయంత్రం దీపాలంకరణ, ఉదయం అల్పాహార విందు, మధ్యాహ్న భోజన వసతులను కూడ ఏర్పాటు చేశామని అన్నారు. ఎటువంటి సమస్యలు లేకుండా భక్తులకు కార్తీక సోమవారాన్ని పురస్కరించుకొని భారీ ఏర్పాట్లు చేశామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు పవన్, యోగేశ్వర్‌శర్మ, పోకల విక్రమ్, మధు తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక మాసం ప్రత్యేక పూజలు

**బద్వేలు అర్బన్, నవంబరు 06 ప్రభాతవార్త :**



కార్తీక మాసం పురస్కరించుకొని ఆదివారం పట్టణంలోని రూపరాంపేట శివాలయం,పోరుమామిళ్ళ రోడ్‌లో ఉండే శివాలయంతో పాటు పలు శివాలయాల వద్ద ఉన్న నాగులకు పలువురు మహిళలు తెల్లవారుజామునే చన్నీటి స్నానాలు ఆచరించి నాగుల వద్ద కార్తీక ద్వీపాలు వెలిగించి పాలు పోసి, చలి పిండి, సొద్దలు, కాయా కర్పూరం సమర్పించుకొని భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పవిత్రమైన కార్తీక మాసం పురస్కరించుకొని మహిళలు తెల్లవారుజాము నుండే కార్తీక ద్వీపాలు వెలిగించి, చిన్నా, పెద్దలతో సహా నాగులకు ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రసాదాలను అందజేశారు.

# అమ్మవారిశాలలో లక్ష కుంకుమార్చనను జయప్రదం చేయాలి

**– ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు**

**బద్వేలు అర్బన్, నవంబరు 06 ప్రభాతవార్త :**



కార్తీక మాసం పురస్కరించుకొని ఈ నెల 11వ తారీఖు శుక్రవారం శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారిశాలలో లక్ష కుంకుమార్చన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు, సెక్రటరి కొలిశెట్టి నాగరాజుతో పాటు పలువురు కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ సందర్భంగా వార్త విలేకరితో వారు మాట్లాడుతూ కార్తీక మాసం సందర్భంగా గతంలో ఎన్నడూ లేని విధంగా తమ కమిటీ ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న లక్ష కుంకుమార్చన కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళలం దరూ పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలన్నారు. ముందుగా పేర్లు నమోదు చేసుకున్న వారికి మాత్రమే అవకాశం ఉంటుందన్నారు. లక్ష కుంకుమా ర్చన కార్యక్రమంలో పాల్గొనడం వలన వివాహం కానివారికి వివాహం, వ్యాపార అభివృద్ధి, ఆరోగ్యం, విద్యాభివృద్ధి, సంతాన ప్రాప్తి లాంటి అనేక శుభ పరిణామాలు కలుగుతాయన్నారు. కావున ఈ కార్యక్రమంలో 102 మంది దంపతులకు మాత్రమే అవకాశం ఉంటుందన్నారు. ముందుగా పేర్లను నమోదు చేయించుకొని జరగబోయే లక్ష కుంకుమార్చన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు.

# మెగా లీగల్ అవేర్‌నెస్ ప్రోగ్రాం

**కడప లీగల్, నవంబరు 6, ప్రభాతవార్త:**




కడప నగరం చిన్నచౌకులో ఉన్న ఏపీ బీఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల/కళాశాలలో నల్సా మాడ్యుల్ మెగా లీగల్ అవేర్‌నెస్ క్యాంప్ నిర్వహించినట్లు సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జీ ఎస్.కవిత తెలిపారు. ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ న్యూఢిల్లీ ఆదేశాల మేరకు ఈనెల 13 వరకు సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. 2015 స్నేహపూర్వక పతకం గురించి వివరించారు. నేటి బాలలే రేపటి పౌరులని, బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమన్నారు. విద్యను అభ్యసించాల్సిన వయసులో పిల్లలతో పని చేయించడం చట్ట రీత్యా నేరమని తెలిపారు. టోల్ ఫ్రీ నెంబర్లు 100, 1098ల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిపార్ట్‌మెంట్ స్టాల్స్ ఏర్పాటు చేయడంతో విద్యార్థుల తల్లిదండ్రులు స్టాల్స్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కడప లేబర్ ఆఫీస్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస్, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శ్రీమతి సునీత, ఛైర్‌పర్సన్ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్మన్ డా.వీవీ సాంబశివరావు, రిహాబిలిటేషన్ ఆఫీసర్ డిజేబుల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ఎం.శ్రీకాంత్, వన్ స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటీవ్ ఆఫీసర్ శ్రీమతి అశ్విని, ప్యానల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు, బాలికల గురుకుల పాఠశాల జిల్లా కోఆర్డినేటర్ శ్రీమతి సుకన్య, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ అచ్చయ్య, వన్‌స్టాఫ్ సెంటర్ సిబ్బంది, డొమెస్టిక్ వైలెన్స్ సిబ్బంది, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# విధులకు డుమ్మా కొడుతున్న పారిశుద్ధ్య కార్మికులు

**జీతాలు ఇవ్వలేమంటున్న పంచాయతి అధికారులు**

**రైల్వేకోడూరు, నవంబరు 6 ప్రభాతవార్త**

రైల్వేకోడూరు మండలంలో పారిశుద్ధ్య కార్మికులు గత 2 రోజులుగా పట్టణంలో విధులు నిర్వహించకుండా జీతాలు పెంచాలని కొందరు బయటి వ్యక్తుల ద్వారా ప్రలోభాలకు లొంగిపోయి విధులు నిర్వహించడం లేదని పట్టణంలో పలువురు వ్యాపారులు అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పారిశుద్ధ్య కార్మికులకు వారికి కేటాయించిన జీతాలను అందజేస్తూ అధనంగా ఉపసర్పంచ్ తోట శివసాయి అందజేస్తున్న అంతకన్నా గొంతెమ్మ కోర్కెలు కోరుతూ విధులను పాటించకుండా కొంతమంది కార్మిక నాయకుల మాటలతో మోసపోతున్నారని ఆరోపణలు మెండుగా ఉన్నాయి. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జీతాలు వారికి పెండింగ్‌లో లేకుండా వారికి వెంటనే కేటాయించిన జీతాలను అందజేస్తున్నామని అలా కాకుండా కొంతమంది ద్వారా విధులను ఆటంకపరుస్తూ బయట వ్యక్తులను నమ్ముతున్నారని, అలాంటివారి మాటలు నమ్మవద్దని కూడ పంచాయతి అధికారులు పేర్కొంటున్నారు. వీరి సమస్యలపై జిల్లా పంచాయతి అధికారులు ప్రత్యేక చొరవ చూపి పారిశుద్ధ్య కార్మికులు విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని పట్టణంలోని ప్రజలు కోరుతున్నారు.

# ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన వైసిపి ప్రభుత్వం

**–మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్ రెడ్డి**

**రాయచోటి.నవంబర్ 06 ప్రభాతవార్త**



రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించిందని రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. రాయచోటి పట్టణంలో ఆదివారం 17 వార్డులో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధిని గాలికి వదిలారని సర్పంచ్‌లకు వచ్చే నిధులను కూడా ప్రభుత్వం పలు రకాల దోపిడీలకు గురి చేస్తున్నదని ఆరోపించారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను కూడా సర్పంచ్‌లకు ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులను కూడా రాష్ట్ర ప్రభుత్వం ఏదో సాకు చెప్పి స్వాహా చేస్తున్నదన్నారు. రాయచోటి పట్టణంలో ఇంటర్నల్ రోడ్లన్ని అస్తవ్యస్తంగా ఉన్నాయని డ్రైనేజీ వ్యవస్థ అసౌకర్యంగా ఉందని అధికార యంత్రాంగం కూడా నిధులు లేక నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నదని ఆయన ఆరోపించారు. వచ్చే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అఖండ విజయం సాధిస్తుందని రమేష్‌కుమార్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మున్సిపల్ అధికారులు దోమల నిర్మూలనకు డిడిటి స్ప్రే చేయడం కాని, పాగింగ్ చేయడం కాని లేదని రమేష్‌కుమార్ రెడ్డికి తెలియజేశారు. దోమలు అధికంగా ఉండి ప్రజలకు మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ జ్వరాలు ప్రభలుతున్నాయని అధికారులు వెంటనే దోమలు నివారణకు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. రమేష్‌కుమార్ రెడ్డి ఇంటింటికి వెళ్లి వైసిపి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలు అవినీతి అక్రమాలు ధరలు పెంపుదల గురించి వివరించడం జరిగింది. వైసిపి ప్రభుత్వంలో దారిద్ర్య రేఖకు దిగువనున్న కుటుంబాలు జీవనం చాలా ఇబ్బందిగా ఉందన్నారు. ప్రతి ఇంటిలో ఉన్న వారందరిని పలకించడం వారి సమస్యలను రమేష్‌కుమార్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలో ఖాదర్‌బాషా, రాయచోటి పట్టణ అధ్యక్షులు బోనమల ఖాదర్‌వలి, రూరల్ అధ్యక్షులు మురికినాటి వెంకటసుబ్బారెడ్డి, రాజంపేట పార్లమెంట్ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి, బిసి సెల్ కన్వీనర్ శివప్రసాద్‌నాయుడు (గుట్టబాబు), టిఎన్ఎస్ఎఫ్ సాయిప్రతాప్, కొట్టే చలపతి, సోనిరాజ్ ఖలీమ్, జావీద్ అత్తర్, జాబీర్, రెడ్డెయ్య, గన్‌మెన్ రాజు, రఘు, ఎండి ఇలియాజ్, గంగాధర్, జామీద్, బసిరెడ్డి, దేరంగుల రామక్రిష్ణ, హాజీ ముబారక్, జి.పవన్‌కుమార్‌రాజు, కిరణ్, ఖదీర్, కుమార్, మన్సూర్, రెహమాన్, పాల్గొన్నారు.

# మహా ప్రసాద వినియోగంతో ముగిసిన బ్రహ్మంగారి జయంతి ఉత్సవాలు

**బ్రహ్మంగారి మఠం, నవంబరు 06 ప్రభాతవార్త :**



ప్రముఖ పుణ్య క్షేత్రమైన బ్రహ్మంగారి మఠంలో భూత, భవిష్యత్, వర్తమాన కాలజ్ఞాన కర్త జగద్గురు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి 414వ జయంతి ఉత్సవాలు మూడవ ఆదివారం మహా ప్రసాద వినియోగంతో ముగిశాయి. ఉదయం బ్రహ్మంగారు, గోవిందమాంబ గ్రామోత్సవంతో మొదలై స్వామివారికి వివిధ రకాల పూజలు నిర్వహించినట్లు ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ, మఠం మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి, పూర్వపు మఠాదిపతి కుమారులైన వెంకటాద్రి స్వామి, వీరభద్రయ్య స్వామి, దత్తాత్రేయ స్వామి, వీరంభట్లయ్య స్వామి పాల్గొనడం జరిగింది. భక్తులకు మహా ప్రసాద వినియోగం చేసి రాత్రికి సహస్ర దీపాలంకరణ చేపట్టడం జరిగినది. ఈ సహస్ర దీపాలంకరణలో భక్తులు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చోరీకి పాల్పడిన 9 మంది దొంగలు అరెస్ట్

**– రూ.1.57లక్షలు 6 ఎలక్ట్రానిక్ ఆటోల బ్యాటరీలు, 7 షీలింగ్ ఫ్యాన్లు స్వాధీనం**

**కడప క్రైం, నవంబరు 6, ప్రభాతవార్త:**



కడప నగరంలోని మహిళా ప్రాంగణంలో బ్యాటరీలు, ఫ్యాన్లు ఇతర వస్తువుల దొంగతనానికి పాల్పడిన 9 మంది దొంగలను తాలూకా పోలీసులు అరెస్ట్ చేసినట్లు కడప డీఎస్పీ వెంకట శివారెడ్డి తెలిపారు. వారి వద్ద నుంచి రూ.1.57లక్షలు విలువ చేసే 6 ఎలక్ట్రానిక్ ఆటోల బ్యాటరీలు, రూ.7వేలు విలువ చేసే 7 షీలింగ్ ఫ్యాన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. నగరంలోని మహిళా ప్రాంగణంలో శనివారం ఉదయం 11.30 గంటల ప్రాంతంలో బ్యాటరీలు, ఫ్యాన్లు చోరీకి గురైనట్లు మహిళా ప్రాంగణం మేనేజర్ శ్రీదేవి తాలూకా పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు ఈ విషయమై తాలూకా పోలీసుస్టేషన్‌లో కేసు నమోదైందని, విచారణలో భాగంగా తన ఆధ్వర్యంలో తాలూకా ఇన్‌స్పెక్టర్ ఉలసయ్య, ఎస్సై రామకృష్ణయ్యలకు రాబడిన సమాచారం మేరకు ఆదివారం నగరంలోని ఇర్కాన్ సర్కిల్ సమీపంలోని శ్రీవెంకటేశ్వరస్వామి గుడి వద్ద 9 మందిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. అరెస్టు అయిన వారిలో సి.కె.దిన్నె మండలం బలిజపల్లె గ్రామానికి చెందిన ఎద్దులకొండు హరిచరణ్, మూర్తి హేమంత్‌కుమార్, అనంతపురం జిల్లా హిందూపురం సుభాష్‌నగర్‌కు చెందిన కె.నితిన్, కడప రవీంద్రనగర్‌కు చెందిన షేక్ సాహిల్, షేక్ అబ్దుల్ సికిందర్, మోచంపేటకు చెందిన షేక్ హర్షద్, షేక్ నూర్ అహ్మద్, మరో ఇద్దరున్నారు. సీఐ ఉలసయ్య, వారి సిబ్బంది ముద్దాయిలను విచారించగా హరిచరణ్, హేమంత్‌కుమార్, కె.నితిన్, నితిన్‌రెడ్డి అనే వారు గత నెల 12వ తేదీన కడప నగర శివార్లలోని ఇందిరానగర్‌లో ఓ ఇంటిలోకి ప్రవేశించి బీరువా పగలగొట్టి అందులోని రూ.80వేలు, ఒక జత కమ్మలు దొంగలించినట్లు ఒప్పుకోవడం జరిగిందన్నారు. వీరందరిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరుస్తామన్నారు. దొంగలను పట్టుకోవడంలో కృషి చేసిన సిబ్బందిని అభినందించడం జరిగిందన్నారు.

# ఇనుప కడ్డీలు చోరీ

**దువ్వూరు, నవంబరు 6, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని జిల్లెల్ల గ్రామం వద్ద గత నెల 25వ తేదీన గ్రామ సచివాలయం వద్ద రైతు భరోసా కేంద్రానికి అవసరమైన ఇనుప కడ్డీలను కాంట్రాక్టర్ లక్ష్మీరెడ్డి ఉంచగా సుమారు రూ.1.90వేలు విలువ చేసే కడ్డీలు చోరీకి గురైనట్లు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు ఎస్సై కేసీ రాజు తెలిపారు. జిల్లెల్లలో గ్రామ సచివాలయానికి, ఆర్‌బీకే, హెల్త్ సెంటర్‌కు కాంట్రాక్టర్ కడ్డీలు ఉంచాడు. వాటిని గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించారని ఫిర్యాదు చేశాడు. ఈ విషయంపై ఎస్సై మాట్లాడుతూ ఇనుప కడ్డీలు కేసు చేదిస్తామని కొంత మంది అదుపులో ఉన్నారని కడ్డీలు కూడా రికవరీ చేస్తామని తెలిపారు.

# ప్రివెంటివ్ అధికారిగా కడప యువతి

**కడప, నవంబరు 6 ప్రభాతవార్త**



స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ లెవెల్ - 2020 తుది పరీక్ష ఫలితాల్లో కడపకు చెందిన సాయి మేఘన ప్రివెంటివ్ అధికారిగా ఎం పికైంది. ఎలాంటి కోచింగ్ లేకుండా తొలి ప్రయత్నంలోనే జాతీయస్థాయిలో 1024 ర్యాంకు సాధించింది. కడప నగరం ఎర్రగుంట్ల మండలం, సున్నపురాళ్ళపల్లెకు చెందిన తొడిమె సూర్యనారాయణరెడ్డి, నీరజల కుమార్తె అయిన సాయి మేఘన చిన్నప్పటి నుంచి చదువులో చురుగ్గా ఉండేది. ఆమెకు సోదరి సాయి మోక్షణ ఉన్నారు. ప్రస్తుతం వీరు కడప హౌసింగ్ బోర్డు కాలనీలో నివాసం ఉంటున్నారు. తన విజయానికి తల్లితండ్రుల ప్రోత్సహమేనని తెలిపింది .ఏజీ బీఎస్సీ బెంగళూరులో చదివిన సాయి మేఘన బెనారస్ యూనివర్సిటీలో ఎంబీఏ పూర్తి చేసినట్లు ఎర్రగుంట్ల సాయిమేఘన తెలిపారు.

# మానవత సేవలు ప్రశంసనీయం

**వేంపల్లె, నవంబరు 06, ప్రభాతవార్త :**



మానవత స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న సేవలు, ప్రత్యేకించి వేంపల్లె మండల శాఖ చేస్తున్న సేవా కార్యక్రమాలు బహు ప్రశంసనీయమని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి కొనియాడారు. ఆదివారం వేంపల్లెలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రెండు ఉచిత మార్చురీ ఫ్రీజర్లను ప్రారంభించారు. ఒక ఫ్రీజర్‌ను నారాయణ హైస్కూల్ కరస్పాండెంట్ నారాయణరెడ్డి, రెండవ ఫ్రీజర్ దేవిరెడ్డి లక్ష్మణ కృష్ణారెడ్డి బహూకరించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ మానవ సేవయే మాధవసేవ, ప్రార్థించే పెదవుల కన్నా సేవ చేసే చేతులు మిన్న అన్నారు. ఈ కార్యక్రమంలో శాంత బయోటెక్ సహ వ్యవస్థాపకులు రామకృష్ణారెడ్డి, మానవత వ్యవస్థాపకులు రామచంద్రారెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి, ఏపీఐఐసి డైరెక్టరు చంద్ర ఓబుళరెడ్డి, ఎంపీపీ లక్ష్మిగాయత్రి, సర్పంచి శ్రీనివాసులు, ఏపీ సివిల్ సప్లైస్ డైరెక్టరు షబ్బీర్‌వలి, చక్రపాణిరెడ్డి, కృష్ణతేజ, నవనీశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర చరిత్రను మలుపు తిప్పిన జగన్‌రెడ్డి పాదయాత్ర

**వేంపల్లె, నవంబరు 06, ప్రభాతవార్త :**



ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం చరిత్రలో నిలిచిపోయేలా ప్రజా సంకల్ప యాత్ర సాగిందని, వైఎస్ఆర్ సీపీ వేంపల్లె మండల కన్వీనరు చంద్ర ఓబుళరెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ గన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర చేసి ఆదివారం ఐదేళ్ల పూర్తయిన సందర్భంగా ఆయనతో పాటు జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి, సర్పంచి శ్రీనివాసులు, ఎంపీపీ లక్ష్మిగాయత్రి, ఏపీ సివిల్ సప్లైస్ డైరెక్టరు షబ్బీర్‌వలి, తదితరులు పులివెందుల-రాయచోటి బైపాస్‌రోడ్డులోని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్షనాయకుడి హోదాలో 341 రోజులు 3648కిలోమీటర్ల మేర పాదయాత్ర కొనసాగిందన్నారు.కార్యక్రమంలో ఎంపీటీసీలు కటిక చంద్రశేఖర్, మణిగోపాల్‌రెడ్డి, ఏపీఎస్ఆర్టీ కోఆర్డినేటరు మారం శ్రీకాంత్‌రెడ్డి, ప్రచార కమిటి కన్వీనరు బాబా షరీఫ్, నాయకులు రామగంగిరెడ్డి, ఆర్ఎల్‌వి ప్రసాద్‌రెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, ఆదినారాయణరెడ్డి, నిసార్‌బాషా, జయరాములు, కమతం రాజా, వార్డు సభ్యులు అంజి, సునీల్, ఉమర్, బికారి, షామీర్, తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో తులసిపూజ

**వేంపల్లె, నవంబరు 06, ప్రభాతవార్త :**



వేంపల్లె పట్టణంలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరిదేవి ఆలయంలో శనివారం క్షీరాబ్ది ద్వాదశి సందర్భంగా ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వ్యంలో భక్తి శ్రద్ధలతో తులసి పూజ నిర్వహించినట్లు మహిళామండలి అధ్యక్షురాలు బచ్చు భాగ్యేశ్వరమ్మ తెలిపారు. కృష్ణునికి ప్రత్యేక అలంకరణ చేసి, తులసికోటను అలంకరించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తులసి స్వయంగా శ్రీమహాలక్ష్మి స్వరూపమని, అందుకే శ్రీమహావిష్ణువుకు అత్యంత ప్రీతికరమైనదని, తులాభారంలో సత్యభామ సమర్పించిన సకల సంపదలకు లొంగక రుక్మిణి సమర్పించిన ఒక్క తులసి దళానికి శ్రీకృష్ణుడు బద్ధుడైనాడని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు బైరిశెట్టి నాగలక్ష్మి, సెక్రెటరీ గోనుగుంట్ల సంధ్యారాణి, జాయింట్ సెక్రెటీ కాంభోజి నిర్మల, సభ్యులు పుల్లగూర శ్రీదేవి, వడ్లకుంట మృదుల, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వడ్లకుంట రాజారావు, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు గోనుగుంట్ల హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 20న జిల్లా స్థాయి నృత్య పోటీలు

**కడప కార్పొరేషన్, నవంబరు 6, ప్రభాతవార్త:**




ఆరోగ్యమే మహాభాగ్యం, ఆయురారోగ్యా లతో మనిషి జీవితం కొనసాగాలంటే శారీరక శ్రమ అవసరం. అందుక నే దేశ ప్రధాని మోదీ కళ నృత్యంలో క్రీడలను కూడా అంతర్భాగం చేశారని ఏపీ డ్యాన్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరీష్, ట్రెజరర్ బాబులు అభిప్రాయపడ్డారు. ఆదివారం స్థానిక భాగ్య నగర్ కాలనీ డ్యాన్స్ కార్యాలయంలో మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల కడప జిల్లా స్థాయిలో నృత్య పోటీలు తిరుపతిలో జరగనున్నట్లు తెలిపా రు. డిసెంబరు 27, 28, 29 తేదీల్లో జాతీయ స్థాయి నృత్య పోటీలు తిరుపతి లో జరగనున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో ఎన్నికైన వారిని రాష్ట్ర స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో ఎన్నికైన వారిని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో నృత్య ప్రదర్శన పోటీలో పాల్గొంటారని పేర్కొన్నారు. నైపుణ్యత కలిగిన మాస్టర్‌లచే శిక్షణ పొందిన నృత్య కళాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తారని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర అధ్యక్షులు జల్లి మధుసూదన్, సెక్రటరీ సురేంద్రారెడ్డిల ప్రోత్సాహంతో జిల్లా నుంచి 40 మంది మీరట్‌లో జరిగిన పోటీల్లో పాల్గొనడం జరిగిందన్నారు. అక్కడ 13 గోల్డ్ మెడల్స్, 2 సిల్వర్ మెడల్స్ సాధించినట్లు వెల్లడించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను క్రీడల్లోనూ, నృత్య కళాకారులను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. 2024లో జరగబోయే ఒలింపిక్స్ పోటీలలో కడప జిల్లా విద్యార్థులు పాల్గొని విజయాన్ని సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈనెల 20న జరిగే జిల్లా స్థాయి నృత్య పోటీలలో 8 నుంచి ఆ పైస్థాయి వయసు ఉన్న వారు ఎవరైనా పాల్గొనవచ్చుని పిలుపునిచ్చారు. వివరాలకు 9398060270, 9059005490 సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో ఏపీ డ్యాన్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు రాణా ప్రతాప్, శర్వాన్, సెక్రటరీ జీఎస్ సూర్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ తేజస్విని, గౌరవాధ్యక్షులు రఘునాథ్, కడప సెక్రటరీ రాజు పాల్గొన్నారు.

# అనంతపురం గంగమ్మ దేవతకు భక్తులు పూజలు

**లక్కిరెడ్డిపల్లె, నవంబరు 6, ప్రభాతవార్త:**



మండలంలోని అనంతపురం గ్రామంలో వెలసిన శ్రీ అనంతపురం గంగమ్మ దేవతకు ఆదివారం వేలాది మంది భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు ఉన్న భక్తులు బోనాలు సమర్పించి తలనీలాలు అర్పించారు. ఆలయ ఛైర్మన్ నరసింహారెడ్డి ప్రత్యేక అధికారి రవీంద్ర రాజులు భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసి క్యూలైన్ల ద్వారా అమ్మవారి దర్శనాన్ని కల్పించారు. ఆలయ పూజారులు అమ్మవారి విశేషాలు తెలియజేస్తూ భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.